ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

గురువారం 11, జులై 2024 16 పేజీలు



2వ పేజీలో...

## జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా భూసేకరణ పూర్తి చేయాలి

జులై నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి కావాలి అధికారులకు సీఎం ఆదేశాలు

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల





# రైతుల అభిప్రాయాల మేరకే.. రైతు భరోసా..

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి

రైతులందరి అభిప్రాయాల మేరకే రైతు భరోసా మార్గదర్శకాలు రూపొందిస్తామని రైతు భరోసా క్యాబినేట్ సబ్ కమిటి చైర్మన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాలో రైతు భరోసాపై రైతులు, కౌలు రైతులు, మేధావులు నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాతే రైతు భరోసా ఎన్ని ఎకరాలకు ఇవ్వాలి, ఏయే స్థాయి రైతులకు ఇవ్వాలి అనే అంశాలపై ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మొట్ట మొదటి వర్క్‌షాప్ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులు అన్ని వర్గాల ప్రజలు రైతు భరోసా అమలుపై స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వెల్లడించాలని అదే సందర్భంలో కౌలు రైతులకు ఏ విధంగా మేలు చేయాలనే అంశంపై కూడా సూచనలు చేయాలని ఆయన కోరారు.

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రైతు సంఘ నాయకులు రైతులు సహాకార బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు వ్యవసాయశాఖ సైంటిస్టులు ఇతర మేధావులు, దాదాపు 200మందికి పైగా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. పలువురి అభిప్రాయాలు విన్న తర్వాత భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లా రైతులు ప్రగతిశీల భావాలు కలిగిన వారని ఈ పథకం అమలుకు సంబంధించి సరైన సూచనలు సలహాలు చేయగలరని అన్నారు. మొట్ట మొదటి వర్క్‌షాప్ ఖమ్మంలో ప్రారంభించి రాష్ట్రంలోని మిగిలిన 9 ఉమ్మడి జిల్లాలో అభిప్రాయాలు స్వీకరించిన తర్వాత రైతు భరోసా పథకం అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలంటే యజమాని తోటి ఆ కౌలు రైతు ఒక అగ్రిమెంటు చేయించుకోవాలి అలా చేయించుకుంటే పంట సాయం చేయవచ్చనే అంశంపై రైతులు సరైన సూచనలు ఇవ్వాలని కోరారు. దీనిపై కొందరు రైతులు మాట్లాడుతూ కౌలు రైతుకు భూమి యజమాని ఎవ్వరు కూడా అగ్రిమెంట్ వ్రాయరని అలా వ్రాసేందుకు అనేక అనుమానాలు

ప్రగతిశీల భావాలకు ప్రతీక ఖమ్మం జిల్లా

రైతు భరోసా వర్క్‌షాప్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కౌలు రైతులకు కూడా మేలు జరిగేలా సూచనలు ఇవ్వండి

మంత్రులు తుమ్మల, పొంగులేటి



2వ పేజీలో...

# సరిహద్దుల్లో.. మరింత భద్రత

మావోయిస్టుల కట్టడికి కేంద్ర హోం శాఖ చర్యలు

జాయింట్ టాస్క్‌ఫోర్స్ యూనిట్ల ఏర్పాటు


చర్ల, వెంకటాపురం మండలాల్లో నూతన క్యాంపులు ?

రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ...

కేంద్ర హోం శాఖ పరిశీలనలో అంశం

త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ..

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు ఉద్యమాన్ని మూడళ్ళలో కూకటి వేళ్ళతో కూల్చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. అన్నల కంచుకోట అబూజ్‌మడ్ ప్రాంతంలో భద్రతా బలగాలు పాగా వేసి ఏరివేత ప్రారంభించారు. ఈ క్రమంలో గడిచిన మూడు నెలల వ్యవధిలో అనేక ఎన్‌కౌంటర్లు ప్రారంభించారు. పీపుల్స్‌వార్ ఉద్యమ ప్రస్తానం ప్రారంభం నాటి నుంచి నేటి వరకు ఎన్నడూ లేని విధంగా వందల మందిని మట్టుపెట్టారు.



మహ్మాద్ హుస్సేన్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం -మావోయిస్టు నేత ఆజాద్

మధ్యపేజీలో...



# కోల్ ప్లాంట్‌లో సునీలోడి.. హవా..!

- వర్కులు చేయించకుండానే బిల్లులు పెడుతున్న వైనం
- 20 ఏళ్ల నుంచి ఒకే ప్లేస్‌లో ఎలా చేస్తున్నారు.?
- కిందిస్థాయి సిబ్బంది, తన క్యాడర్ అధికారులను వేదిస్తున్న డీఈ
- ఉన్నతాధికారుల అండదండలు పుష్కలం
- కీలక విభాగంలో కోట్ల రూపాయల్లో కొనుగోళ్లు
- కోల్‌ప్లాంట్‌లో అవినీతికి పాల్పడుతున్న ఉన్నతాధికారి

2వ పేజీలో...

# ఉద్యోగుల బదిలీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, జులై 10, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ బదిలీలపై ఉన్న నిషేదాన్ని ఎత్తివేస్తూ



16వ పేజీలో...

# రైతుల అభిప్రాయాల మేరకే రైతు భరోసా...

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంటాయని పేర్కొన్నారు. కానీ కౌలు రైతుకు న్యాయం చేయాలని మాత్రం రైతులు కూడా అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంతో సహా అందరికి న్యాయం జరిగే విధంగా రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలైన తర్వాత ప్రభుత్వం రైతుభరోసా నిధులు ఇవ్వకుండా జాప్యం చేసేందుకే ఆసెంబ్లీ సమావేశాలకు ముందు ఈ అభిప్రాయ సేకరణను చేపట్టారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఆసెంబ్లీ సమావేశాల్లోనే రైతు భరోసాపై చర్చించి రైతులకు పంట సాయం అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా ప్రజాధనాన్ని పంట పోలాలకే కాక గుట్టలు, చెరువులు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కూడా రైతుబంధు ఇచ్చిందని అటువంటి విధానం సరికాదని అన్నారు. అందుకే రైతులతోపాటు కౌలు రైతులకు కూడా మేలు చేసేందుకు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో రైతుల నుంచే అభిప్రాయాలు తీసుకొని మార్గదర్శకాలు రూపొందిస్తామని అన్నారు. రైతు భరోసా క్యాబినేట్ సబ్ కమిటి చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రైతులందరికి న్యాయం చేసేందుకు ప్రజాదనం సక్రమమైన పద్దతిలో ఖర్చుపెట్టేందుకు పూర్తి స్థాయిలో అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

**– పంట పండించే వారికే రైతు భరోసా ఇవ్వాలి –**

రైతు భరోసాపై తమ అభిప్రాయాలు చెబుతూ అత్యధికంగా రైతులు పంట పండించే రైతులకే పంట సాయం అందించాలని సూచించారు. సన్న,చిన్నకారు రైతులకు ఇవ్వాలని భూస్వాములకు పంట సాయ ఇవ్వద్దని ఎక్కువ మంది తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. కొంత మంది ఒక రైతుకు ఎంత పొలం ఉన్నప్పటికి పది ఎకరాలు కటాఫ్‌గా తీసుకొని పంట సాయం చేయాలని సూచించారు. కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి వ్యవసాయ పరికరాలపై సబ్సిడి, విత్తనాలు ఎరువులపై సబ్సిడి ఇవ్వడంతోపాటు పండించిన పంటలపై బోనస్ ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు మాట్లాడుతూ అభిప్రాయ సేకరణ వేగంగా జరగాలని రైతు భరోసా ఇచ్చే విషయంలో ఐటి,రిటర్న్స్,తెల్లరేషన్‌కార్డు వంటి అంశాలను పరిగణలోకి తీసుకోకూడదని, కౌలు రైతులకు ఖచ్చితంగా న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో 30 నుంచి 40శాతం మంది కౌలురైతులు ఉన్నారని ఆత్మహత్యలు చేసుకునే రైతుల్లో వారే అధికమని అన్నారు. వైరాకు చెందిన మరో రైతుసంఘం నాయకులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అనేకమందికి పట్టాలు లేవని అటువంటి రైతులకు ఎటువంటి ప్రయోజనాలు సమకూరడం లేదని అన్నారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తే అన్నిరకాల రైతులకు మేలు జరగుతుందన్నారు. 2011 చట్టాన్ని అమల్లోకి తెస్తే కౌలు రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. పంట రుణమాఫీకి సంబంధించి 2018, 2014 సంవత్సరాల్లో కటాఫ్ డేట్ ప్రకటన వల్ల అనేక మంది రైతులు నష్టపోయారని ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. ఝాన్సీ అనే మహిళా రైతు మాట్లాడుతూ రైతు భరోసాను ఎవరు వ్యవసాయం చేస్తే వారికే ఇవ్వాలన్నారు. వ్యవసాయం చేయని యజమానులకు రైతు భరోసా ఇవ్వడం వల్ల పొలాలు బీడ్లుగా ఉంచి పంట పండించకుండా జాతికి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. సుబాబులు, జామాయిల్ వంటి తోటలు వేసేవారికి రైతు భరోసా ఇవ్వద్దని వారు సూచించారు. ఇలా ఈ చర్చలో అత్యధికంగా కౌలు రైతులకు మేలు చేయాలనే సూచిస్తూనే ఈ వ్యవసాయం చేసే వారికే రైతు భరోసా ఇవ్వాలనే పలు సూచనలు చేశారు. కల్లూరు మండలానికి చెందిన కౌలు రైతు మాట్లాడుతూ ఎక్కడ కూడా కౌలు రైతు యజమానుల భూములు కాజేసిన దాఖలాలు లేవన్నారు. అదే సందర్భంలో యజమానికి ఇవ్వాల్సిన రైతు భరోసా తమకు ఇవ్వాలనే అడగలేదని తమకు గతంలో ఇచ్చిన మాదిరిగా రుణాలు, సబ్సిడిపై ట్రాక్టర్లు, పరికరాలు, ఎరువులు, విత్తనాలు అందిస్తే సరిపోతుందని పంటలపై బోనస్ ఇస్తే తమకు సరిపోతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కౌలు రైతులు రైతులే కాదని, పంట పండించే తమను ఘోరంగా అవమానించిందని అందుకే కౌలు రైతులంతా ఆ ప్రభుత్వాన్ని ఓడించడంలో కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. జొన్నల గద్ద రవి మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులతో పాటు కౌలు రైతులకు కూడా సహాయం చేయాలని డ్రిప్ ఇరిగేషన్ పరికరాలతో పాటు సబ్సిడిలు ఇవ్వాలని సూచించారు. భూక్య చిన్న మాట్లాడుతూ ఎన్ని ఎకరాలు పొలం ఉన్న పది ఎకరాలకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. ఎం.కృష్ణ ఇల్లందు సొసైటి అధ్యక్షుడు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు 90శాతం పట్టాలు లేవని వారిలో ఎకరం పొలం ఉన్నవారు మరో 5ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తే పంటకు సబ్సిడి ఇచ్చే సమయంలో ఆ రైతుకు ఉన్న ఒక ఎకరానికే సబ్సిడి ఇచ్చి మిగిలిన 4ఎకరాల్లో పండిన పంటను ప్రైవేట్ మార్కెట్‌లో అమ్ముకోవాల్సి వస్తుందని అన్నారు. ఏజెన్సీలో పట్టాలు లేకుండానే దశాబ్దాలుగా వ్యవసాయం సాగుతున్నందున పండించే రైతుకు ప్రతి పంటకు ప్రభుత్వ గిట్టు బాటు ధర బోనస్ ఇస్తే మేలు జరుగుతుందని రైతు భరోసా ఇవ్వకపోయిన అన్ని పంటలకు బోనస్ ఇస్తే సరిపోతుందన్నారు.

రైతు భరోసా లేకుండా పంటలన్నింటికి బోనస్ ఇస్తే సరిపోతుందనే సూచనపై డిప్యూటీ సీఎం కొద్దిసేపు ఆ రైతుతో చర్చించి ఆ వివరాలు తీసుకొని నమోదు చేసుకున్నారు. మహ్మద్ మౌలానా మాట్లాడుతూ భూ సంస్కరణల చట్టంలోని కేటాయించిన భూమి ఎంతో అన్ని ఎకరాలకు రైతు భరోసా ఇస్తే సరిపోతుందని సూచించారు. మరికొందరు రైతులు మాట్లాడుతూ రూ.15వేలు రైతు భరోసాలో రూ.10వేలు రైతుకు ఇచ్చి రూ.5వేలు కౌలు రైతుకు ఇస్తే బాగుంటుందని సూచించారు. మొత్తం మీద రైతు భరోసాపై సన్నచిన్నకారు రైతులకు, వ్యవసాయం చేసే రైతులకే ఇవ్వాలనే డిమాండ్ మెజారిటి రైతుల నుంచి వినిపించింది.

ఈ కార్యక్రమంలో ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కె.రామకృష్ణారావు, శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ రాగమయి దయానంద్, తెల్లం వెంకట్రావ్, గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్, వ్యవసాయ శాఖ ఉమ్మడి జిల్లా అధికారులు విజయనిర్మల,బాబురావులు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా భూసేకరణ పూర్తి చేయాలి

**జులై నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి కావాలి**

**అధికారులకు సీఎం ఆదేశాలు**

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల**

**ఖమ్మం,జులై 10, ప్రభాతవార్త:**

జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా భూసేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి, వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి జాతీయ రహదారుల భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇందనశాఖల మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత జౌళిశాఖల మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఎక్స్‌ప్రెస్ వే ఉత్తరభాగం, మంచిర్యాల వరంగల్, ఖమ్మం, విజయవాడ ఎన్‌హెచ్ 163జి, అర్మూర్-జగిత్యాల, మంచిర్యాల ఎన్‌హెచ్ 63 నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్‌లు ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ ఎన్‌హెచ్ 163 జి రహదారి మన రాష్ట్రంలో దాదాపు 334 కిలోమీటర్ల మేర ఉంటుందని దీనికి సంబంధించి 1383 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 1284 హెక్టార్ల భూమికి ఆవార్డు పాస్ చేశామని, 415 హెక్టార్ల భూమి జాతీయ రహదారుల అధారిటికి అప్పగించడం జరిగిందని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌హెచ్ 163జి పరిధిలో పెండింగ్‌లో ఉన్న 99 హెక్టార్ల భూసేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవదిలో పూర్తి చేయాలన్నారు. భూసేకరణ అవార్డు పాస్ చేసి భూ బదలాయింపు జరగని సంబంధిత రైతులు, భూ యాజమాన్యంతో చర్చించి అర్బిట్రేషన్‌కు వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. అర్బిట్రేషన్ ప్రక్రియలో జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేయాలని, గత 6నెలల కాలంలో సంబంధిత భూసేకరణ ప్రాంతాల్లో జరిగిన అత్యధిక విలువ లావాదేవిల డాక్యుమెంట్‌లు అర్బిట్రేషన్ ద్వారా జారీ చేస ఆవార్డులతో జత చేయాలని, జులై నెలాఖరు నాటికి అర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. భూసేకరణ ప్రక్రియలో కలెక్టర్‌లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అధారిరిటి ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో కోల్పోతున్న అటవీశాఖ భూములకు ప్రత్యామ్నయ భూములు గుర్తించి అఫార్ స్టేషన్ ప్రారంభించాలని, అటవీశాఖ ద్వారా అవసరమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ ట్రాఫిక్ ఎక్కువగా వున్న చాలా ప్రాంతాల్లో సర్వీస్‌రోడ్లు, అండర్ పాస్‌లు ఏర్పాటు లేదని, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగపూర్ - అమరావతి రహదారికి కార్పొరేషన్ పరిధిలో భూములు కోల్పోతున్న వారికి సరైన పరిహారం అందించాలన్నారు. దంసలాపురం నగర ప్రవేశం వద్ద ఎంట్రీ ఎక్జిట్ పాయింట్లు ఇవ్వాలని, ఇందుకై నేషనల్ హైవే ద్వారా కావాల్సిన భూసేకరణ చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ నాగపూర్ - అమరావతి హైవే భూసేకరణ సమస్యలు పరిష్కరించి, నెలరోజుల్లో పూర్తి చేస్తామనితెలిపారు. పనులు ఆగిన చోట భూములు కోల్పోతున్న వారితో చర్చించి పనుల పూర్తికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు.

# కోల్‌ప్లాంట్‌లో సునీలోడి హవా...

**పాల్వంచ, జూలై 10 - ప్రభాతవార్త:**

రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందిస్తున్న కేటీపీఎస్‌లో ఓ అధికారి ఏళ్లతరబడి ఇక్కడే ఉంటూ పాతుకుపోయి కీలక విభాగంలో కోట్లలో కొనుగోలు చేసి భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. అయినా కానీ అధికారులు ఎవరూ నోరుమెదపడం లేదు. సీఈ, డీఈలను సైతం మచ్చిక చేసుకొని వారికి కావాల్సిన వారికి పడేసి వచ్చిన దాంతో మొత్తం తానే స్వాహా చేసేసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఒక అధికారిని ఒకే స్థానంలో ఎలా ఉంచుతారు, ఆ అధికారిని ఎందుకు బదిలీ చేయడం లేదని పలు రకాలుగా అనుమానాలు వచ్చినా కానీ అధికారులు మాత్రం బదిలీ చేయమంటే చేయమని ఖరాఖండిగా చేప్పేస్తున్నారనే చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే అధికారుల తీరు కూడా అలానే ఉంది కాబట్టి. కేటీపీఎస్ కోల్ ప్లాంట్‌లో పనిచేసే ఓ అధికారిపై కార్మికులు, ఉద్యోగులు, తన క్యాడర్‌స్థాయి అధికారులు వివిధ ఆరోపణలు చేస్తున్నా కానీ ఉన్నతాధికారులు మాత్రం ఏం కాలేదులే అని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. తను ఏళ్ల తరబడి ఉండటమే కాదు తాను చెప్పినట్లు చేయకపోతే కిందిస్థాయి సిబ్బందిని మరింత వేదింపులకు గురి చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని పలు సంఘాల నాయకులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. 'మనోడు అసలు ఏమనుకొని విధుల్లో చేరాడో కానీ... తనకు లక్కు బాగానే కలిసొస్తుందని చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే ఒకే స్థానంలో అది కూడా ఒకే చోట ఏళ్ల తరబడి పాతుకుపోవడం అంటే మాటలు కాదు. చాలా వరకు ఐదేళ్లలోపు ఖచ్చితంగా బదిలీలు కాక తప్పదు. కానీ మనోడిని మాత్రం బదిలీ చేయాలంటే అధికారుల మనస్సు ఒప్పుకోవడం లేదేమో.. తెలియదు కానీ అతడిని అక్కడే అలానే వదిలేశారు. ఏళ్ల తరబడి ఒకేచోట వర్కు చేయడంతో అక్కడ ఉన్న అన్నింటిపై అతనికి మంచి పట్టు ఉంటుంది. దీంతో ఉన్నతస్థాయి అధికారులకు తాయిలాలు ఇచ్చుకుంటూ వారికి బిర్యానీలు, పార్టీలు ఇస్తూ మచ్చిక చేసుకొని తనవైపు తిప్పుకొని భారీగానే దండుకుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ అధికారి అండదండలు చూసుకొని ఓ ఆర్టిజన్ కూడా అందరిపై అజమాయిషి చెలాయిస్తున్నట్లు ఆరోపణలు కూడా లేకపోలేదు.

**– కిందిస్థాయి సిబ్బందిని వేదిస్తున్న అధికారి**

కేటీపీఎస్ కర్మాగారాల కోల్ ప్లాంట్‌లో పనిచేసే ఓ అధికారిపై ఉద్యోగులు, కార్మికులు వివిధ ఆరోపణలు చేస్తున్నారు. విధుల్లో తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదు సైతం అందించారు. ఈ విషయాన్ని పలు సంఘాల నాయకులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. కోల్‌ప్లాంట్‌లో ఆర్టిజన్ స్థాయి నుంచి సూపరింటెండెంట్ ఇంజనీర్ వరకు సుమారు వెయ్యి మంది విధులు నిర్వహిస్తున్నారు. కేటీపీఎస్ కర్మాగారాల్లో విద్యుత్ ఉత్పత్తికి ప్రధానంగా కావాల్సిన బొగ్గు ఇక్కడి నుంచే అందుతుంది. పలు స్థాయిల్లో డివిజన్‌లోని ఎస్ఈ, నలుగురు డీఈలు, ఏడీఈ, ఏఈ, ఏఈఈ, ఇతర ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషిస్తారు. ఎలక్ట్రికల్, మెకానికల్, ఆపరేషన్, ఫ్యూయల్ నిర్వహణ విభాగాల డీఈలపై ఎస్ఈ, సీఈ స్థాయి ఉన్నతాధికారి నియంత్రణ ఉంటుంది. కానీ ఆ అధికారుల తర్వాతి స్థానంలో ఉండే డీఈ స్థాయి అధికారి చెప్పిందే శాసనమని, లేదంటే కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇటీవల పలువురు ఉద్యోగులు ఆరోపించారు. పైస్థాయి అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. ఇదేమిటని నిలదీసే ఇంజనీర్లను అదును చూసి బదిలీ చేయడమో, లేదా విభాగాలు మార్చడమో చేస్తున్నారని సమాచారం. ప్లాంట్‌లో ఏది జరిగినా ఆయన కనుసన్నల్లోనే జరగాల్సిందే. కార్యాలయ పని వేళలు, క్షేత్రస్థాయి తనిఖీలు పట్టించుకోరు. స్మార్ట్ ఫోన్ గంటలు పాటు వాడతారనే విమర్శలు ఉన్నాయి.

**– ఉన్నతాధికారుల అండదండలు పుష్కలం**

మనోడికి ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగానే ఉన్నాయి. ఎందుకంటే ఏ వర్కు చేయించినా అందుకు తగిన బిల్లులు పెట్టడు కానీ అధికారులు మాత్రం నిధులు విడుదల చేస్తారు. ఆయన ఎంత కొటేషన్ చేసి ఇస్తారో దానిపై గుడ్డిగా సంతకాలు చేసేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు అధికారి 11 సంవత్సరాలుగా వర్కులు చేయకుండా ప్రతీ సంవత్సరం రూ.50 లక్షలు వర్కులు చేయకుండా బిల్స్ పెట్టుకుంటున్నాడు. ఆడవాళ్లు ఇప్పటికీ 15 మంది బాధితులు ఉన్నారని, తమను కూడా వేదింపులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. అతను చదివింది డిప్లమాలో మెకానికల్ కానీ అతను ఎలక్ట్రికల్ మెయింటినెన్స్ చేస్తున్నాడు. ఇతనికి ఎస్ఈ నుంచి సీఈ అందరూ సపోర్టు చేస్తున్నారనితెలుస్తోంది. అధికారులందరినీ బిర్యానీలు, డబ్బులు ఇచ్చుకుంటూ మెయింటినెన్స్ చేస్తున్నాడని సంఘాలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తి విచారణ జరిపించి సదరు డీఈపై చర్యలు తీసుకోవాలని కార్మికులు, కార్మిక సంఘాల నేతలు, ఉద్యోగులు కోరుతున్నారు.

# అడిషనల్ ఎస్సై సీమా నాయక్ సేవలు మరువలేనివి

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :* మండలంలోని పోలీస్ స్టేషన్ లో అడిషనల్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న సీమా నాయక్ బుధవారం ఉదయం ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో అకాల మృతి చెందడం పట్ల స్థానిక ఎస్సై సాయికిషోర్ రెడ్డి తన సహచర పోలీస్ సిబ్బంధితో కలిసి పోలీస్ స్టేషన్లో ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం లోని శ్రీసాయినగర్ సీమా నివాసానికి తరలివెళ్ళారు. అక్కడ అంతిమ కార్యక్రమాలలో పాల్గొని తమ సంతాపం వెలిబుచ్చారు. సాయంత్రం దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ పోలీస్ విధుల పట్ల ఎంతో క్రమశిక్షణతో ప్రతి రోజు ఉండేవారని, సీమా సేవలు పోలీస్ శాఖకు మరువలేనివన్నారు. ఎంతటి కష్టమైన డ్యూటీ అప్పగించినా నిత్యం చిరునవ్వుతో స్వీకరిస్తూ తన పనిని తాను సక్రమంగా చేసుకుంటూ తోటి పోలీసులకు ఆదర్శంగా ఉండేవారన్నారు.నిన్నటి వరకు పోలీస్ స్టేషన్ లో అందరితో కలివిడిగా తిరిగిన సీమా బుధవారం గుండెపోటుతో మరణించాడని తెలిసి జీర్ణించుకోలేక పోతున్నామని ఆవేదన చెందారు. గత జనవరి 25 న దమ్మపేట పోలీస్ స్టేషన్ లో విధులు చేపట్టారని , షుమారుగా 18 నెలల పాటు సీమా తన సేవలను దమ్మపేట పిఎస్ కు అందించారని బావోద్వేగులయ్యారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీమా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు పోలీస్ కానిస్టేబుల్స్, రైటర్స్, హోమ్ గార్డ్స్, కంప్యూటర్ ఆపరేటర్, అడిషనల్ మృతి పట్ల తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. సీమా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఎస్సై ప్రతాపరెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్స్ లక్ష్మణ్, రెడ్డి, చారి, వీరబాబు, తిరుపతి, భద్రయ్య, బాలకృష్ణ, నాగముత్యం, ఉమెన్ కానిస్టేబుల్ కృష్ణవేణి, హోమ్‌గార్డ్స్ శ్రీదర్, సుబ్బు, నర్సింహారావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ,

## నేరాలు-దారుణాలు

### గుండెపోటుతో రెండవ ఎస్ఐ మృతి

*దమ్మపేట, జూలై 10 ప్రభాతవార్త:*



దమ్మపేట పోలీస్ స్టేషన్లో అదనపు ఎస్ఐ రెండవ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సీమా నాయక్ గుండెపోటుతో మరణించారు. ఖమ్మంకు చెందిన ఆయన దుగురోత్ సీమా నాయక్ స్థానిక స్టేషన్లో కొంత కాలంగా ఎస్ఐగా విధులు నిర్వహిస్తుండగా ఖమ్మంలోని ఆయన స్వగృహంలో మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో పరిస్థితి విషమించి మరణించారు. ఆయన మరణం పట్ల స్థానిక ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డితో పాటు సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### ఎస్ఐకి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, జూలై 10 ప్రభాతవార్త:*
ఎస్ఐ దుగులోత్ సీమా నాయక్ భౌతిక కాయాన్ని శాసనసభ్యులు జారె ఆదినారాయణ సందర్శించి నివాళులుర్పించారు. దమ్మపేట స్టేషన్లో రెండవ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సీమా నాయక్ ఖమ్మంలోని ఆయన స్వగృహంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించారు. దీంతో బుధవారం ఖమ్మం వెళ్ళిన ఎమ్మెల్యే జారె ఎస్ఐ భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### బిసి స్టడి సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్

*ఖమ్మం విద్యావిభాగం,జూలై 10, ప్రభాతవార్త:*
నగరంలో బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో టిజిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ నిరుద్యోగ యువతి, యువకుల కొరకు ఈనెల 22 నుండి 75 రోజుల పాటు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ జి.శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆధ్వర్యంలో 150 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వారికి కోచింగ్ వ్యవధిలో ప్రతి అభ్యర్థికి నెలకు రూ.5000/-లు స్టైఫండ్ (బుక్ ఫండ్ రవాణాతో సహా) మంజూరు చేయబడుతుందన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కి అర్హత సాధించిన అభ్యర్థులు తమ దరఖాస్తును నేటి నుంచి ఈ నెల 19 వరకు ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా అప్లయి చేసుకోవాలని వారు సూచించారు. అప్లయి చేసుకొనే అభ్యర్థులు తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి రూ.5లక్షల లోపు ఉండాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు. మరింత సమాచారం కొరకు 08742-227427, 9573859598, 9059793456, 9652161850 సంప్రదించగలరు.

### పారిశుధ్య పనులను తనిఖీచేసిన డివిజనల్ పంచాయతీ అధికారి



*అశ్వాపురం,జూలై10,ప్రభాతవార్త.*
అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న వివిధ రకాల పారిశుధ్యపనులను బుధవారం భద్రాచలం డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్‌కుమార్ తనిఖీ చేశారు.పంచాయతీ సెగ్రిగేషన్ షెడ్డులో తడి-పొడి చెత్తను వేరుచేసే విధానం,కంపోస్ట్ తయారీ,నీరు నిల్వవున్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయించడం,ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి వారి స్థలాలలో వున్నటువంటి నిల్వ నీటిని జేసీబీతో కచ్చా డ్రైన్లు ఏర్పాటుచేసి తీయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ భూక్యా శ్రీనివాస్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సగ్గుర్తి కృష్ణచైతన్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

*అశ్వాపురం,జూలై10,ప్రభాతవార్త.*



భద్రాచలం ఎఎస్పీ అంకిత్ కుమార్ శంకవర్‌ని బుధవారం ఆయన కార్యాలయంలో దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎఎస్పీకి పుష్ప గుచ్ఛం మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి



*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయు మండల కార్యదర్శి జయమ్మ డిమాండ్ చేశారు. డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమోరాండంను తహశీల్దార్ సీహెచ్ సుధాకర్‌కు అందజేశారు.మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.వేతనాలు పెంచాలని,భద్రత కల్పించాలని,ప్రతి నెల విధిగా వేతనాలను చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీను,టి.బుల్లి, ఎం.సుగుణ.ఏ.గోవిందమ్మ,కె.సుజాత,వల్లా లక్ష్మీ,అనసూర్య,భద్రమ్మ,పార్వతి,బి.సుశీల,టి.రమాదేవి,టి.జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



*ఖమ్మం రూరల్, జులై 10, ప్రభాతవార్త:*
ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల భావి జీవితానికి పూలబాటలు వేయాలని ఖమ్మం రూరల్ మండలం విద్యాశాఖ అధికారి శామ్యూల్ కోరారు. బుధవారం మంగళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోన్నతి పొంది ఇతర పాఠశాలలకు బదిలీ అయిన లూర్దు మేరి, వి.నందియా, జి.పాపారావుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మాజీ సర్పంచ్ యండపల్లి రాధిక, సొసైటీ డైరెక్టర్ యండవల్లి రవి, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ వేముల దేవేంద్రమ్మ, ఉసికల గురవయ్య, మాజీ ప్రధానోపాధ్యాయులు పొట్ల వెంకటప్పయ్య, ఉపాధ్యాయులు టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ రవి వితరణ



*కామేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ ఆరెం రవి జింకల బంజర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్‌లు, ఎరేజర్లు, షార్పనర్‌లను బుధవారం అందజేశారు.స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేసి వితరణగా అందించినందుకు మాజీ సర్పంచ్ రవిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.వారి దాతృత్వాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో షేక్ ఖాసీం, వెన్ను హరికృష్ణ, బానోతు సక్రు, షేక్ నాగుల్ మీరా, ఎండి పాషా, ఉపాధ్యాయులు జె.వెంకటేశ్వర్లు, డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలి

*అశ్వాపురం,జూలై10,ప్రభాతవార్త.*
గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలని సీఐ జి అశోక్‌రెడ్డి ప్రజలకు సూచించారు.బుధవారం ఆయన మండలంలోని గోదావరి పరీవాహక ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా బట్టీలగుంపు పంచాయతీ ప్రజలకు వరదల పట్ల అవగాహన కల్పించారు.ఎగువ ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నందున గోదావరి వరదలు పెరిగే అవకాశముందని అలాంటి సందర్భంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్ళేందుకు సిద్ధంగా వుండాలని తెలిపారు.ప్రజలు వరదల పట్ల అప్రమత్తంగా వుంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బట్టీలగుంపు మాజీ సర్పంచ్ బట్టా సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.




# మాస్టర్ ప్లాన్‌పై కసరత్తులు

**-రామాలయం అభివృద్ధికి అడుగులు**

**-భద్రాద్రి దేవాదాయ శాఖ అధికారులు**

**-పలు అంశాలపై కీలక చర్చలు**

భద్రాచలం, ప్రభాతవార్త :



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా శ్రీసీతారామచంద్రస్వామి వారు సతీసమేతంగా సంచరించిన సంచరించిన పుణ్యనేల భద్రగిరి అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో సుందర భద్రాద్రి ప్రగతికి మాస్టర్ ప్లాన్ రూపొందించినప్పటికి అది అమలుకు నోచుకోలేదు. స్థల సమస్య ప్రధాన అవరోధంగా చూపెట్టి పుణ్యక్షేత్ర ప్రగతి అంశం పక్కన పెట్టారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ... భద్రాచలం పుణ్యక్షేత్ర అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలం రామాలయాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించిన విషయం విధితమే. డిప్యూటీ సీఎం, జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సైతం భద్రాచలం అభివృద్ధికి సమాలోచన చేస్తున్నారు. ఈ మేరకు హైద్రాబాద్‌లో మంగళవారం మంత్రుల సమక్షంలో దేవాదాయ శాఖ అధికారులు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం అధికారులతో భద్రాద్రి రామాలయం అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను చర్చించారు. ఆంధ్రాలో కలిసిన బద్రాచలం చెందిన పురుషోత్తపట్నం గ్రామంలోని రామాలయంకు చెందిన భూములపై కూడా చర్చ వచ్చినట్లు తెలిసింది. భద్రాచలంకు చెందిన ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలు ... ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల, తదితర గ్రామపంచాయతీల వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ పంచాయతీలు తెలంగాణకు వస్తే ఒతక ఆలయ ప్రగతి సత్వర సాధ్యమవుతుందని తెలంగాణ ప్రభుత్వం కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆంధ్రతో ఈ విషయం చర్చిస్తున్నట్లు ,తప్పకుండా ఈ గ్రామ పంచాయతీలు భద్రాచలంలో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా బుధవారం దేవాదాయ శాఖ కమీషనర్ హనమంతరావు, ఆర్కిటెక్ మూర్తి, జేసీ వేణుగోపాల్, ఆర్డీవో దామోదర్‌రావు భద్రాచలంకు వచ్చి రామాలయానికి చేరుకుని, ఆలయ ప్రగతికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను చర్చించినట్లు తెలిసింది. రామాలయ అభివృద్ధిలో భాగంగామాఢవీధుల్లో విస్తరణ కోసం కొన్ని భూములు, ఇళ్ళు కోల్పోతున్న నిర్వాసితులతో వారు మాట్లాడినట్లు సమాచారం. ఈ భూముల వ్యవహారానికి సంబంధించి దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. త్వరలోనే ఈ మాస్టర్ ప్లాన్ అమలుకు నోచుకోనున్నట్లు సమాచారం. దీనిపై తుది కసరత్తు సీఎం రేవంత్‌రెడ్డి చేసి మాస్టర్ ప్లాన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనట్లు తెలిసింది. అదే జరిగితే త్వరలోనే సుందర భద్రాద్రి నిర్మాణం సాధ్యమయ్యే అవకాశం ఉంది. ఎంతోకాలంగా ఇదే అంశంపై రామభక్తులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## మారుమూల ప్రజల ఆరోగ్య సంరక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం

**భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీలోని ప్రజల మారుమూల సంరక్షణ, సౌకర్యాలను అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్‌సంక్వార్ తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం సరిహద్దు వలస గొత్తికోయ గ్రామమైన సిరిగుండం గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహింఆచరు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ గ్రామప్రజలుతో మాట్లాడుతూ ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరిగి పరిశీలించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యఆరోగ్య సిబ్బంది సహకారంతో 52 కుటుంబాలకు చెందిన 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్లలకు, వృద్ధులకు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మంది పంపిణీ చేశారు. మారుమూల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినందుకు భద్రాచలం ఏఎస్పీ దుమ్ముగూడెం సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్‌బాబు, ఎస్సై గణేష్, ఆర్.ఎస్సై హరీష్, డా.పుల్లారెడ్డి, పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సైకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో గత రెండు సంవత్సరాలుగా ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల బదిలీపై వెళ్తున్న ఎస్సై కేశవరావును దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు పలువురు సిబ్బంది బుదవారం ఘనంగా సన్మానించారు. పోలీసు స్టేషన్ వద్ద జరిగిన బదిలీ వీడ్కోలు కార్యక్రమంలో ఎస్సై కేశవరావును శాలువా కప్పి సన్మానించారు. దుమ్ముగూడెం మండలంలో పోలీసు శాఖ ద్వారా ఎస్సై కేశవరావు అందించిన సేవలను సిబ్బంది కొనియాడారు. అదేవిధంగా ఎస్సైతో పాటు బదిలీపై వెళ్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లను సన్మానించారు. ఎస్సై గణేష్, ఎస్సై సత్యనారాయణ, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామ శివారులో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులు, వారి వద్ద నుండి రూ.8260 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## పరిశుభ్రతపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పీహెచ్‌సీ పర్ణశాల పరిధిలో గల బక్క చింతలపాడు, ఎం కాశీనగరం గ్రామాలలో దోమల మందు పిచికారి చేయడం జరిగింది. యాంటీ లార్వా ఆపరేషన్ ఇంటింటి సర్వే చేయడం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల



పరిశుభ్రత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. బొక్క చింతలపాడు గ్రామంలో డాక్టర్ రేణుక రెడ్డి, హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో గర్భిణీ స్త్రీలు ముగ్గురు, బాలింతలు ఒకరు, జలుబు దగ్గు, మైండ్రల్మెంట్స్, జ్వరంతో ఉన్నవారికి ఇద్దరికీ రక్త పూతల తీయడం మొత్తం 46 మందికి ఉచిత మందులు ఇవ్వడం వ్యాధి నిరోధక టీకాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేణుక రెడ్డి, పిహెచ్ఎన్ వెంకట నరసమ్మ, హెచ్‌విహెచ్‌వి అన్న సూర్య, హెచ్‌ప నాగేశ్వరరావు, ఏఎన్ఎం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ రాజేష్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేశారు.

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

**-నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సీఐటీయూ**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు కోరికల దినం సందర్భంగా దుమ్ముగూడెం మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎమ్మార్వోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కొలగాని రమేష్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉద్యతం చేయడం కోసం సిఐటియు కేంద్ర కమిటీ పిలుపుమేరకు జూలై 10న కోరికల దినం పాటించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు కమలదేవి కృష్ణ దేవి, లక్ష్మి, ఆశా నర్సు తిరుమల, బిల్డింగ్ వర్కర్స్ రమేష్, కార్మికులు సుస్మిత, సమ్మక్క, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని ఎంపీపీఎస్ బత్తుల నగర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ చౌహాన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రమేష్, శిరీషబాయిలను గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలకు పెన్సిల్లు, పెన్నులు, రబ్బర్లు, షార్పర్లు, చాక్లెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సుజాత, అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఆశా వర్కర్ కమల, ఎస్ఎంసి మాజీ చైర్మన్ సుబ్బరాజు, సమ్మయ్య, రాంబాబు, చంటి, ప్రసాద్, భగత్, సుశీల, రజిత, నరసింహారావు, శాంతమ్మ, మల్లీశ్వరి, సునీత, రమణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్ష తేదీని మూడు నెలలు పొడిగించాలి



*లక్ష్మీదేవిపల్లి, జూలై 10 - ప్రభాతవార్త:*
బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘువల సూచనలతో ఉపాధ్యాయులకు, మెరుగైన ప్రిపరేషన్ అందించడానికి డీఎస్సీ పరీక్ష తేదీని రెండు లేదా మూడు నెలలు పొడిగించాలని బీఆర్ఎస్ నాయకులు అభ్యర్థించారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. యువకులకు డీఎస్సీ పరీక్ష కీలకమైన మైలురాయి, వివిధ ఊహించలేని పరిస్థితులు, కొనసాగుతున్న విద్యా పరమైన సవాలు కారణంగా గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ప్రస్తుతకాల పరిమితిలో తదితనం సిద్ధం కావడానికి కష్టపడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఉన్న షెడ్యూల్ ఒత్తిడి వారి మానసిక, శారీరక శ్రేయస్సును ప్రతీకూలంగా ప్రభావితం చేస్తుందని, వారి స్ఫూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించే సామర్థ్యాన్ని అడ్డుకుంటుందని, ఈ ఇబ్బందులు దృష్ట్యా మేము టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం, డీఎస్సీ పరీక్ష తేదీని రెండు లేదా మూడు నెలలు పొడిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టి వెంకటేశ్వరరావు, కరం చంద్రశేఖర్, తాడూరి రజాక్, బానోత్ రవి, బీఆర్ఎస్ మండల పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, నక్క మదు, లావుడ్యా పూర్ణ, బట్టు కనకరాజు, పొదిలి వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణం - ఆర్థిక సాయం చేసిన కొల్లి ఫౌండేషన్





*లక్ష్మీదేవిపల్లి, జూలై 10 - ప్రభాతవార్త:*
మండలంలోని గట్టుమల్ల పంచాయతీ శివారు గంగమ్మకాలనీ ఛత్తీస్‌గఢ్ నుంచి25 సంవత్సరాల క్రితం వలస వచ్చిన కూలీలు స్థిర నివాసం ఏర్పరుచ్చుకున్నారు. వీరు కూలకి వెళ్లినప్పుడు వారి ప్లిలలకు ఒక తాత్కాలిక అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రముఖ సామాజిక వేత్త లగడపాటి రమేష్, అంగన్‌వాడీ శాశ్వత భవనం లేక ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి అంగన్‌వాడీ కేంద్రాన్ని దత్తత తీసుకొని ఏడు సంవత్సరాల క్రితం కొల్లి ఫౌండేషన్ వారిని సంప్రదించి విషయాన్ని వివరించారు. వారు స్పందించి శాశ్వత భవన నిర్మాణం చేపట్టి మూడేళ్ల క్రితం పూర్తి చేశారు. అక్కడ అంగన్‌వాడీ సెంటర్‌లో పనిచేసే టీచర్లకు టాయిలెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఖమనమం కొల్లి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కల్పనా చౌదరికి విషయాన్ని వివరించారు. ఆమె స్పందించి అంగన్‌వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మాణం చేశారు. అక్కడ పనిచేసే టీచర్‌కు, వలస కూలీలు కోసం, కొల్లి ఫౌండేషన్ దాతృత్వానికి, సహకారం అందించిన రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## హరిబాబును పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 10 :*
ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స తర్వాత ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మణుగూరు పట్టణ ప్రముఖులు, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబును బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, సుబ్బారెడ్డి, గాండ్ల సురేష్, తూపూడి శ్రీను, పాతూరి వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలి



*జూలూరుపాడు, జూలై 10 - ప్రభాతవార్త:*
ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో ప్రజలకు విషజ్వరాలు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్‌పాషా డిమాండ్ చేశారు. మాట్లాడుతూ... దోమల నివారణకు ప్రత్యేక హెల్త్ క్యాంపులు నర్విహించాలని, అధిక వర్షాల వల్ల విష జ్వరాలు ప్రబలకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని 24 పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విషజ్వరాలు రాకుండా బ్లీచింగ్ చల్లి పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. డ్రైనేజీలు శుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగాయని, వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పసుపులేటి పవన్, కొండ హనుమంతరావు, బడుగు మౌళి, వంశీ, అభి నాగయ్యలు పాల్గొన్నారు.

## సాగుచేసే భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలి



*అశ్వాపురం,జులై10,ప్రభాతవార్త.*
మండలంలో సాగు చేస్తున్న భూములకు,నాన్ ఏజెన్సీ ప్రాంతమైన నెల్లిపాక రెవెన్యూ పరిధిలో సాదాబైనామా దరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు
జారీ చేయాలని తెలంగాణ జన సమితి నాయకులు బుధవారం తహశీల్దార్ బి స్వర్ణకు వినతిపత్రం అందజేశారు.అందులో ప్రధానంగా నెల్లిపాక రెవెన్యూ పరిధిలో 60యేండ్లకు పైబడి వరి సాగుచేస్తున్న రైతులకు నేటికీ పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయలేదని,గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడి ఇష్టారాజ్యంగా 190భూములను బై నెంబర్లను కేటాయిస్తూ పాసు పుస్తకాలు జారీ చేయడంతో యేండ్ల తరబడి సాగుచేస్తున్న పాసు పుస్తకాలు రాక రైతుబంధు రైతుబీమా రాక తీవ్రంగా నష్టపోయారని,బ్యాంకులలో రుణాలు పొందలేక పంట పండించాక భూమికి సంబంధించిన పత్రాలు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.రెండోవిడుత దరఖాస్తు చేసుకున్న వందలాది సాదాబైనామా పత్రాలు జాడలేకుండా పోయాయని తెలిపారు.వరిసాగు చేసే ఐదు కుంటల భూమికి కూడా పట్టాదారు పాసుపుస్తకంఅందజేస్తానన్న కేసీఆర్ సాగుచేసే రైతులను మోసం చేశాడని,సాగుచేయని భూములకు రైతుబంధు రైతుబీమా వర్తింప జేశారని తెలిపారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సాగుచేసే రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిపగడాల కరుణాకర్‌రెడ్డి మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ నాయకులు గూడూరు శ్రీనివాసరెడ్డి మర్రి మధుసూదన్‌రెడ్డి సాయి వున్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు,:** మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముల్క నరేష్ బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. అన్ని సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జింక శ్రీనివాస్, టి.నర్సింహారావు, ఈర్ల శ్రీను, పెద్దిరాజు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




*చంద్రుగొండ, జూలై 10 - ప్రభాతవార్త:*
అసంఘటిత కార్మికులు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి రామడుగు వెంకటాచారి డిమాండ్ చేశారు. మండల కేంద్రం చంద్రుగొండలోని తహసీల్దార్ కారానయలయం ఎదుట ఆశా వర్కర్లతో కలిసి బుధవారం సీఐటీయూ నాయకులు ధర్నా చేశారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మద్యాహ్నా భోజనం కార్మికుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని అన్నారు. నెలకు కనీస వేతనం రూ.28 వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకు వినతి పత్రం ఇచ్చారు. ఆశావర్కర్ల సంఘం అధ్యక్షురాలు జనగాం రుక్మిణి, విప్పర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చుంచుపల్లి తహసీల్దార్‌కు మెమోరాండం



*చుంచుపల్లి, జూలై 10 - ప్రభాతవార్త:*
మండల బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో చుంచుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి డీఎస్సీ పరీక్ష తేదీని పొడిగించాలని, డీఎస్సీ అభ్యర్థులు చదువుకునే వెసలుబాటు లేకుండా సమయం ఇవ్వకుండా టెట్ పరీక్ష రాసిన ఒక నెల రోజుల వ్యవధిలోనే మొక్కుబడిగా విద్యార్థులకు డీఎస్సీ నిర్వహించడం సరికాదని అన్నారు. ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు తలపెట్టిన పరీక్ష తేదీలకు మూడు నెలల గడువు ఇవ్వాలని గత వారం పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతూ ధర్నాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సంకుబాపన అనుదీప్, బొమ్మిడి శ్రీకాంత్ యాదవ్, ముత్యాల రాజేష్, కొప్పరి నవతన్, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మహ్మద్ జాహిద్, బాచి, రవినాయక్, శ్రీకాంతన నాయక్‌లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్‌వో

*జూలూరుపాడు, జూలై 10 - ప్రభాతవార్త:*
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానర్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇన్సిట్యూషన్, ఫీల్డ్ సిబ్బంది సమయపాలన పాటించాలని అనర్నారు. పీహెచ్‌సీల్లో ప్రసవాల టార్గెట్‌ను పూరినత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐవో డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ చేతన్, స్థానిక మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## టిడిపికి పూర్వ వైభవం తెచ్చేలా కార్యకర్తలు కష్టపడాలి

### నియోజకవర్గస్థాయి సమావేశంలో బక్కిని



*ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*
తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేలా గ్రామాల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కిని నర్సింహులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నరసాపురం కోటమ్మ తల్లి ఆలయం వద్ద అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా జగన్నాధపురం ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాను ఎగురవేసి ప్రదర్శనగా కోటమ్మ ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు. జెండా పండుగ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పార్టీ పున:నిర్మాణం జరుగుతుందని





ఆంధ్రాలో వలే తెలంగాణలో కూడా టిడిపి సునామి సృష్టించాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అధికారం చేపట్టాలన్నారు. కాగా ప్రముఖ వ్యాపారి బిక్కుమల్ల సుధాకర్, విజయలక్ష్మిలు టిడిపిలో జాయిన్ కాగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాపా కృష్ణ మోహన్, వాసిరెడ్డి రామనాధం, కూరపాటి వెంకటేశ్వరావు,మండల అధ్యక్షులు తెల్ల చెన్నయ్య, కీసర లక్ష్మణరావు, చల్లా వెంకటేశ్వర్లు, మహిళ అధ్యక్షురాలు రాజమ్మ, పవన్, పుల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

*ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*



యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి వాటికి దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. వీటి వాడకం వలన కలిగే దుష్ప్రభావాలను తెలిపారు. అదే విధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఫొటోలను అప్‌లోడ్ చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి



*ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*
వర్షాలు పడుతున్న క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములకలపల్లి ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని రింగిరెడ్డిపల్లి బ్రిడ్జి వద్ద ప్రజలతో మాట్లాడుతూ వర్షాలు పడుతున్న క్రమంలో వాగులు, వంకలు పరిమితికి మించి ప్రవహిస్తాయని కావున వాగులు, చెరువుల వద్దకు ఈతలు కొట్టేందుకకు, చేపలు పట్టేందుకు వెళ్ళ వద్దని సూచించారు. అదే క్రమంలో వాగులు లోతట్టు ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని వాగులు పొంగితే రోడ్డు దాటవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కొత్వాలను అభినందించిన మంత్రులు, ఎంపీ





*పాల్వంచ, జూలై 10 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిలు అభినందించారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన రైతు భరోసా సమీక్షా సమావేశంలో కొత్వాల వారిని కలిసిన సందర్భంగా మంత్రులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాలకు శాలువ కప్పి సత్కరించారు. డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ నల్లమల వెంకటేశ్వరరావు, సందీప్, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కొదుమూరు శ్రీనివాసరావు, పైడిపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

### మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు ఉచిత వృత్తి శిక్షణ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. బుధవారం విలేకరు లతో మాట్లాడారు. మహిళలు, యువతకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్కు, రెగ్జిన్ అండ్ లెదర్ బ్యాగ్స్, క్లాత్, జూట్, బంజారా బ్యాగ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం నిర్ణయం తీసుకుందన్నారు. ఆసక్తి గల సింగరేణి కుటుంబాలు, మాజీ సింగరేణి కుటుంబాల మహిళలు, యువత, స్థానిక పరిసర ప్రాంతాల మహిళలు యువత పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఈనెల 20లోపు జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంటు విభాగంలో అందజేయాలని ఆయన తెలిపారు.

# వృత్తి శిక్షణ కోర్సుల ట్రైనర్స్‌కు దరఖాస్తులు ఆహ్వానం

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 10 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్స్ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన



బుధవారం విలేకరులతో మాట్లాడారు. టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్కులకు, రెగ్జిన్ అండ్ లెదర్ బ్యాగ్స్, క్లాత్, జూట్, బంజార బ్యాగ్స్ తయారీలలో శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్స్, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు ఫ్యాకల్టీ, యోగాలో శిక్షణ ఇచ్చేందుకు యోగా గురువులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కోర్సులు నేర్పేవారికి గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత, అనుభవం కలిగిన వారు తమ దరఖాస్తులు ఈ నెల 15 లోపు జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంటు విభాగంలో అందజేయాలని తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం



*ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*
గత కొంతకాలంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీ వెళ్ళిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం ఇటీవల బదిలీలు చేపట్టిన నేపథ్యంలో మండల పరిధిలోని కొమ్ముగూడెం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు అగ్గి రవి, పద్ద కృష్ణకుమారిలు గత పదేళ్ళుగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పారు. వారు ఇటీవల అన్నపురెడ్డిపల్లి మండలంలోని భీమునిగూడెం పాఠశాలకు బదిలీ కావడంతో ఇరువురిని స్థానిక పాఠశాలలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కారం సుధీర్, సున్నం సుధాకర్, గడ్డం ఉదయ్, పాఠశాల ప్రస్తుత ఉపాద్యాయులు గడ్డం కుమార్, ఉషతో పాటు గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రం నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి



*ములకలపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*
కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. కేంద్ర కమిటి పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్ పుల్లారావుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గత పదేళ్ళుగా బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. ఇందులో ప్రభుత్వ రంగ సంస్థలను లీజులకు ఇవ్వడం, అమ్మి వేయడం, ప్రైవేటీకరణ చేయడం లాంటివి మరింత వేగవంతం పెంచిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు లీజులకు ఇస్తే సహించేది లేదన్నారు. కార్మిక చట్టాల రక్షణకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలం వేస్తుందని దీనిని వెనక్కితీసుకోవాలన్నారు. కార్మికులందరికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు పరీక్షలు రద్దు చేసి కనీస వేతనం అమలు చేయాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని, స్కీమ్‌వర్కర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంట శ్రీనివాసరావు, కొడిమె ఇందిర, రుక్మాధరావు, మేకల రమేష్, కె లలిత, భారతి, కుమారి, పార్వతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఫల్టీకొట్టిన కారు-డ్రైవర్‌కు తీవ్రగాయాలు



మధిరరూరల్, జూలై 10, (ప్రభాతవార్త):
మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామ సమీపంలో ఓ కారు ఫల్టీకొట్టగా డ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం అర్థరాత్రి చోటుచేసుకుంది. మడుపల్లి గ్రామానికి చెందిన అంకె రమేష్ తన సోదరుడితో కలిసి మధిర వైపు కారులో వస్తుండగా ఎదురుగా వచ్చిన గుర్తుతెలియన వాహనాన్ని తప్పించే క్రమంలో రోడ్డు పక్కన పొలంలోకి దూసుకెళ్లి ఓ సమాధిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. సోదరుడికి ఎలాంటి గాయాలు కాలేదు. రమేష్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సమాధి దెబ్బతినడంతోపాటు కారు ముందు భాగంగా నుజ్జునుజ్జు అయింది.

## పాఠశాల ఆవరణంలోని చెట్ల పొదల్లోకి పాముచంపేసిన యువకులు

మధిరరూరల్, జూలై 10, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలోని కొద్దిదూరంలో చెట్లపొదల్లోకి రక్తపింజర పాము విద్యార్థులకు కన్పించడంతో భయాందోళనలకు గురయ్యారు. దీంతో విద్యార్థులు కేకలు వేయడంతో ఆవరణానికి కొద్దిదూరంలో క్రికెట్ ఆడుతున్న యువకులు అక్కడకు వచ్చి రక్తపింజర పామును చంపేశారు.

## వన మహోత్సవం



మధిరరూరల్, జూలై 10, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని నాగవరప్పాడు యూపీఎస్ పాఠశాలలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జామ, గిన్నె, గానుగ, కరివేపాకు, మునగ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సంగారావు, ఉపాధ్యాయులు తోక కృష్ణయ్య, సీహెచ్‌వీ.రవికుమార్, డి.లింగయ్య, జి.నాగేంద్రమ్మ, అంగన్‌వాడీ టీచర్ ఏ.కృష్ణవేణి పాల్గొన్నారు.

## రామయ్యకు నివాళులర్పించిన డాక్టర్ రామనాథం

మధిరరూరల్, జూలై 10, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని అల్లీనగరం గ్రామానికి చెందిన సూర్యదేవర రామయ్య(83) హఠాన్మరణం చెందారు. బుధవారం రామయ్య భౌతికకాయాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు మద్దినేని ప్రసాద్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు.



## మరుగుదొడ్డి లేక మహాలక్ష్మిల మనోవేదన



బోనకల్, జులై 10, (ప్రభాతవార్త
కలకోట బస్‌స్టేషన్ ప్రాంగణంలో పబ్లిక్ టాయిలెట్లు వాడుకలో లేకపోవడంతో మధ్య వయస్కులు, షుగర్ వ్యాధి ఉన్న వారు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్ల క్రితం విషయాన్ని గ్రహించిన గ్రామపెద్ద సాల్మన్ అభ్యర్ధన మేరకు అప్పటి మధిర సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నూనె వెంకటేశ్వర్లు సొంత ఖర్చులతో ఆనాడు ఏర్పాటు చేయించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా మారడంతో మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగుతుంది. గతంలో పంచాయతీల పరిపాలనలో మరుగుదొడ్డిని శుభ్రపరిచినప్పటికీ ఆకతాయిలు వికృత చేష్టలతో మరుగుదొడ్లు వాడలేని విధంగా నిరుపయోగంగా మారాయి. తెలంగాణ ప్రభుత్వం మహిలక్ష్మి పథకం ద్వారా బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో మహిళా ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీంతో కలకోట బస్టాండ్ ఐదు గ్రామాలకు కూడలి కావడంతో మహిళా ప్రయాణీకుల తాకిడి బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో బస్‌స్టేషన్ ప్రాంగణంలో నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా మారడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మహిళల సౌకర్యార్థం నీటిసంపును, చుట్టు కంచె ఏర్పాటు చేయించాలని కోరు తు న్నారు.

## పెండింగ్ డిఎలను విడుదల చేయాలి



బోనకల్, జులై 10, (ప్రభాతవార్త
పెండింగ్ డిఎలను విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం మండల కమిటీ సమావేశం బోనకల్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి వి.రాంబాబు మాట్లాడుతూ జులై 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న డిఏలు విడుద ల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఆర్‌సి నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని, బదిలీలు కోరుకోని రిలీవ్ కాని ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. గురుకుల పాఠశాలల సమయాన్ని మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జిఓ శాస్త్రీయంగా లేదని నిపుణులు, మేధావులు, ఉపాధ్యా సంఘం నాయకుల అభిప్రాయాలు తీసుకుని పాఠశాల సమయాన్ని అందరికి అనువుగా ఉండేలా మార్చాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్‌పై ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో స్కావెంజర్ లేక పాఠశాల పరిశుభ్రత కొరవడుతుందని వెంటనే స్కావెంజర్లను నియమించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు బి.ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతే రామకృష్ణ, జిల్లా నాయకులు సదాబాబు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, కోశాధికారి కె.రమేష్, మండల కమిటీ సభ్యులు చిన్న రంగారావు, పి.పుల్లారావు, ఎం. నారాయణ, జి.శ్రీనివాసరావు, పివి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి

కొణిజర్ల,జులై10,(ప్రభాతవార్త):
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు 100% హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ అన్నారు. బుధవారం యుపిఎస్ పెద్దగోపతి, జెడ్పిహెచ్‌ఎస్ పెద్దమునగాల పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వన మహోత్సవంలో పాఠశాలలో ఎన్ని మొక్కలు నాటారు. విద్యార్థుల పురోభి వృద్ధి, వారి హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠాలు బోధించి వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించి విద్యార్థుల ప్రగతి పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అవసరమైతే విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి కారణాలు తెలుసుకొని చదువు యొక్క అవసరాన్ని తెలిపి 100% హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం



బోనకల్, జులై 10, (ప్రభాతవార్త
బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షతన బుధవారం కళాశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్వో పున్నం చందర్, ఎంపిఓ, శాస్త్రి, ఎపిఓ కృష్ణవేణి, ఆర్ఐ లక్ష్మణ్ హాజరై మొక్కలు నాటారు. వృక్ష సంపదను కాపాడాలని, అటవీ ప్రాంతాన్ని పరిరక్షించడం,



మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణంలోకి వచ్చే మార్పులను నియంత్రించ వచ్చని వారు అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మొక్కలను సంరక్షించే బాధ్యతలను తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ ఉన్నం రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలకు కాంపౌండ్ గోడ లేనందున ట్రీ గార్డును దాతలు వితరణ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా,జులై10,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. బుధవారం జూనియర్ కాలేజి వన మహోత్సవం కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు. దేశానికి రెండు కళ్ళు పర్యావరణం చెట్లేనని,ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, తద్వారా వాటిని పరిరక్షించాలని కూడా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతమకంగా తీసుకొని వనమహోత్సవ కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ పాల్గొంచుకొని మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కమీషనర్ చింతా వేణు, సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, శీలం వెంకటనర్సి రెడినడ, ఏదునూరు సీతారాములు, సూర్యదేవర శ్రీధర్, పమ్మి అశోక్, బొళ్ళ గంగారావు, కట్ల రంగారావు, కట్ల సంతోష్, మండలప్రభుత్వ అధికారులు, ఫారెస్ట్ రేంజర్, ఫైర్ ఆఫీసర్, తహశీల్దార్, ఎంఈవో, ఎండివో కౌన్సిలర్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ అండ్ సిబ్బంది, విద్యార్థులు, వార్డు ఆఫీసర్స్, మెప్మా ఆర్పిలు, మున్సిపాలిటీ సిబ్బంది, గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో... మరింత భద్రత

**మావోయిస్టుల కట్టడికి కేంద్ర హోం శాఖ చర్యలు**

**జాయింట్ టాస్క్‌ఫోర్స్ యూనిట్ల ఏర్పాటు**

**చర్ల, వెంకటాపురం మండలాల్లో నూతన క్యాంపులు ?**

**రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ...**

**కేంద్ర హోం శాఖ పరిశీలనలో అంశం**

**త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ..**

చర్ల, ప్రభాతవార్త :

మావోయిస్టు ఉద్యమాన్ని మూడేళ్ళలో కూకటి వేళ్ళతో కూల్చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. అన్నల కంచుకోట అబూజ్‌మడ్ ప్రాంతంలో భద్రతా బలగాలు పాగా వేసి ఏరివేత ప్రారంభించారు. ఈ క్రమంలో గడిచిన మూడు నెలల వ్యవధిలో అనేక ఎన్‌కౌంటర్లు ప్రారంభించారు. పీపుల్స్‌వార్ ఉద్యమ ప్రస్తానం ప్రారంభం నాటి నుంచి నేటి వరకు ఎన్నడూ లేని విధంగా వందల మందిని మట్టుపెట్టారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సరిహద్దులో వారి ఆగడాలను మరింత కట్టడి చేసేందుకు కేంద్ర హోం శాఖ జాయింట్ టాస్క్‌ఫోర్స్ యూనిట్ల (జేటిఎఫ్‌యూ) నెలకొల్పనుంది. ఆ దిశగా శరవేగంగా అడుగులు పడుతున్నాయి.

**-మావోయిస్టుల కట్టడికి చర్యలు**

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల కట్టడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని మరిన్ని చర్యలు చేపట్టాయి. ఇప్పటికే పలు చోట్ల బేస్ క్యాంపుల నిర్మాణాలు చేప్టి సరిహద్దు ప్రాంతాలలో మావోల కట్టడికి చర్యలు తీసుకోగా మరికొన్ని చోట్ల బేస్ క్యాంపుల నిర్మాణాలకు చర్యలు చేపట్టారు. గోదావరి పరివాహక ప్రాంతం అయిన ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉంది. ఛత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణ ప్రాంతానికి గోదావరి మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. దండకారణ్యం నుంచి మావోల రాకను పూర్తిగా కట్టడి చేసేందుకు నూతన బేస్ క్యాంపులతో పాటు జాయింట్ టాస్క్‌ఫోర్స్ యూనిట్లను నెలకొల్పనుంది.

**-మూడు చోట్ల జాయింట్ టాస్క్‌ఫోర్స్ యూనిట్లు**

ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని కొత్తగూడెం ములుగు జిల్లాలో మూడు చోట్ల జాయింట్ టాస్క్‌ఫోర్స్ యూనిట్లను కేంద్ర హోం శాఖ నెలకొల్పనుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపింది. అయితే ఏపి ప్రాంతంలో వాటిని నెలకొల్పాలి అని గతంలో పోలీసు శాఖ ప్రపోజల్స్ పంపగా అది కార్యరూపం దాల్చడానికి కొంత సమయం పట్టింది. ఇటీవల అధికారంలోని వచ్చిన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పోలీసు శాఖ నివేదించగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ దృష్టికి తీసుకెళ్లడంతో ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలలో వీటిని నెలకొల్పనున్నారు. ఇందులో ఆయా రాష్ట్ర పోలీసు బలగాలతో పాటు సీఆర్‌పీఎఫ్, ఇండో టిబిటెన్ బోర్డర్ ఫోర్స్ (ఐటీబీటీ) బలగాలు జాయింట్‌గా పనిచేయనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రెండు చోట్ల చరలన మండలంలో మరో చోట వీటిని నెలకొల్పనున్నారు.

**-మరిన్ని బేస్ క్యాంపుల నిర్మాణం**

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టుల ఉనికిని మరింత కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని బేష్ క్యాంపుల నిర్మాణం చేపట్టనుంది. అందులో భాగంగా చర్ల మండలంలోని కుర్నపల్లి పంచాయతీ పరిధిలో ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలోని భీమారం పాడు పూజారి కాకేర్‌లో నూతనంగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. క్యాంపుల నిర్మాణం చేపడితే మావోయిస్టుల అలజడి మరింత తగ్గే అవకాశం ఉంది.

## మహ్మద్ హుస్సేన్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**-మావోయిస్టు నేత ఆజాద్**



సాధారణ జీవితం గడుపుత్ను మహ్మద్ హుస్సేన్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అక్రమ అరెస్టులను ఖండించండి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండం అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట బుధవారం పత్రికలకు లేఖ విడుదలయ్యింది. కరపత్రాలు పంచుతున్నారనే పేరుతో మంచిర్యాల పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న గత పది సంవత్సరాల కిందట జైలు నుంచి విడుదల అయ్యి సాధారణ జీవితం గడుపుతున్న 73 సంవత్సరాల వయస్సున్న మహ్మద్ హుస్సేన్‌ను కిడ్నాప్ చేసి తరువాత అరెస్టుగా చేస్తున్నారని, ఆర్కే -1 మైన్ రోడ్డు ప్రాంతంలో రామగుండం పోలీసు కమీషనర్ ఆదేశాలు మందమర్రి సీఐ, ఎస్సై పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి నల్లటి బ్యాగ్‌ను భుజానికి వేసుకుని వెళ్తూ కనిపించగా అతనిని ఆపే ప్రయత్నం చేయగా అతడు అక్కడి నుంచి పారిపోయే ప్రత్నం చేశాడని, దానితో పారిపోతున్న వానిని పట్టుకుని తనిఖీ చేయగా బ్యాగ్‌లో డ్యాక్‌మెంట్స్, కరపత్రాలు, వాల్‌పోస్టర్‌లు దొరికినట్లుగా అతనిని విచారించగా నేను మావోయిస్టునని చెప్పుకున్నట్లు ఒక కట్టు కథను సృష్టించారని ఆ లేఖలోపేర్కొన్నారు. 73 సంవత్సరాల వృద్ధుడు పారిపోతుండడం, పది సంవత్సరాలుగా జమ్మికుంటలో సాధారణ జీవితం గడుపుతున్న మహ్మద్ హుస్సేన్ నేను మావోయిస్టుగా చెప్పుకోవడం అనేది ఏ ప్రజలు కూడా నమ్మని అబద్ధాలతో కట్టు కథలుగా అల్లడం కేవలం ఫాసిస్టు పాలకులకు మాత్రమే సాధ్యం అవుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు.

# 'లెదర్‌పార్క్' ఏర్పాటుపై... చిగురించనున్న ఆశలు

**- 22ఏళ్ళుగా ఆశలపల్లకిలో దళిత కుటుంబాలు**

**- 'డిప్యూటీ సిఎం' ఆలోచనల్లో ఈ ప్రాజెక్టు ?**

**- చిన్నతరహా పరిశ్రమల కింద ప్రత్యేకనిధుల మంజూరుదిశగా యోచన**




**దళితుల అభ్యున్నతి దిశగా ప్రభుత్వాలు చేస్తున్న హామీలు ఇస్తున్న నిధులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వారి జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకురాకపోవడం పరిపాటిగా మారాయి. ఏళ్ళ క్రితం నుండి వారి జీవనవృత్తిగా ఉన్న చర్మకారవృత్తి ద్వారా ఉపాధికల్పించేందుకు నాటి ప్రభుత్వం'లిడ్‌క్యాప్' ద్వారా ప్రణాళికలు చేసి అమలుకు పునాదులు వేసిన నాటి ప్రభుత్వాలు మారాయి. రాష్ట్రమే విభజనతో స్వరాష్ట్రం ఏర్పడినా పదేళ్ళకాలం ఆ ఉపాధి కల కలగానే మిగిలి పోయింది... దళితుల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధిలేని దిశగా వ్యవహ రిస్తున్న పరిస్థితులు ఎప్పటికైనా మారకుండాపోతాయా అన్న ఆశ తిరిగి మళ్ళీ 'ఇంది రమ్మ' రాజ్యంతోనే సాకారం కానున్నదన్న సంకేతాలు వెల్లడవు తున్నాయి. నిరుపేదలైన సుమారు 200కి పైగా కుటుంబాలకు ఆసరాగా, యువ తకు ఉపాధిని కల్పించే 'లెదర్‌పార్క్' నిర్మాణం చేపట్టాలన్న కోరిక ను నెరవేర్చేం దుకు డిప్యూటీసిఎం మల్లు భట్టివిక్రమార్క కార్య చరణదిశగా అధికారులతో చర్చించడం ఆశ లకు ఊపిరి పోసేదిగా మారింది.**

మధిర, ప్రభాతవార్త

అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లోనే మారుమూల ప్రాంతంగా ఉన్నా, తనదైన గుర్తింపుతో మధిర ప్రాంతం నైజాం పోరులో తెలంగాణ తొలి, మలివిడత ఉద్యమపోరులో చరిత్రపుటల్లో స్థానాన్ని నిలుపుకున్నది. జనాభా ఓటు బ్యాంకు పరంగా దళిత సామాజికవర్గం ఎక్కువగా ఉన్న ఈప్రాంతంలో ప్రజల జీవనాధారం వ్యవసాయమే. ఈక్రమంలో కళలు, కళాకారులతో పాటు చేతివృత్తులైన చేనేతలు, చర్మకారులు, తివాచీల తయారీ నైపుణ్యత కలిగిన కుటుంబాలెన్నో. వీరిలో ప్రధానంగా అల్పాదాయవర్గాలుగా, నిరుపేదలుగా ఉన్న చర్మకారులకు జీవనోపాధిని కల్పించేందుకు గాను ఆం ధ్ర, తెలంగాణ ప్రాంతాల సరిహద్దుగా ఉన్న మధిరలో లెదర్‌పార్క్‌ను నిర్మించేందుకు గాను 2002లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం మండల పరిధిలోని మడుపల్లి గ్రామంలో ఉన్న సర్వేనెం.701లో సుమారు 26 ఎకరాలను బ. ా వి ం ని కేటాయించింది. చ ె ఎ ్ ు ప్ప ల తయారీతో ఏ ా ట ు చర్మసంబంధింతంగా తయారయ్యే బ్యాగులు, ఇతర వస్తులను ఇక్కడ తయారు చేసేందుకు గాను ప్రత్యేక నిధులను విడుదల చేసింది. ఈక్రమంలో నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన ఆసక్తికలిగిన వారికి 2003లో ఆరునెలల పాటు శిక్షణను కూడా ఇవ్వడం జరిగింది. ఈదిశలో అంబేద్కర్ లెదర్ ప్రొడక్ట్స్ ఇండస్ట్రీయల్ కో-ఆపరేటివ్‌సొసైటీని ఏర్పాటు చేసుకున్న వీరు ప్రభుత్వం మంజూరు చేసిన పార్కు నిర్మాణం పై ఎదురుచూపులు చూడడం వారి వంతైంది. కారణాలేవైనా నాటి ప్రభుత్వ హాయాంలో మరుగున పడిన ఈఅంశం ఆతరువాత రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో, రెండోవిడత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం కాలంలో తెలంగాణ ఉద్యమపోరాటాల కారణంగా కార్యరూపం దాల్చలేదు. ఆపదేళ్ళ కాంగ్రెస్ పాలనలో దళితుల సంక్షేమానికి తీసుకువచ్చిన ఎస్సీ సబ్‌ప్లాన్ కూడా వారి జీవనభృతిని కల్పించే ఈలెదర్‌పార్క్ దిశగా పాలకులను ఆలోచింపచేయలేదు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాతైనా తమ ఆశలు నెరవేరుతాయన్న క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళిన క్రమంలో లిడ్‌క్యాప్ ద్వారా నిధుల మంజూరుకు మరోమారు సానుకూలత లభించింది. సంబంధింత శాఖకు చెందిన అధికారులు మడుపల్లిలోని బ. ా వి ం ని సందర్శించి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని తద్వారా పార్క్ నిర్మాణం చేపట్టవచ్చనిప్రభుత్వానికి నివేదించడం జరిగింది. ఆనివేదికలు ఆమోదం పొందుతాయి, లెదర్‌పార్క్‌నిర్మాణం జరిగిపోతుందన్న వీరి ఎదిరిచూపులు ఎండమావులుగానే మారింది. పలు సందర్భాల్లో తమకు ఇచ్చిన హామీలో బాగంగా లెదర్‌పార్క్ నిర్మాణం చేపట్టాలని సొసైటీ సభ్యులు దీక్షలు చేయడం, నిరసనలు చేయడం, వీటి దీక్షలను విరమింపచేసే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలు హామీలు ఇవ్వడం ఆతరువాత పరిస్థితి ఎప్పటిలాగే మారడం జరుగుతూనే ఉంది. నెరవేరని ప్రభుత్వ హామీకి నిలువెత్తు సాక్షంగా మారిన మధిర లెదర్‌పార్క్‌కు కేటాయించిన భూమి అన్యాక్రాంతం అవుతుందన్న విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన కేటాయింపుపై నేటికి ప్రభుత్వాలు స్పందించపోవడంతో సదరు ప్రభుత్వభూమిలో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు సాగుచేసుకుంటున్నారు. లిడ్‌క్యాప్ కింద ప్రభుత్వం కేటాయించిన భూమిలో పలు ఎకరాలు అసైన్‌మెంట్ కింద పట్టాలు జారీచేయడం జరిగిందన్న విషయమై కొన్ని నెలల క్రితం సొసైటీ సభ్యులు ఫిర్యాదుచేయడంతో కమీషన్ పరిధిలోని అధికారులు స్థలాలను పరిశీలించారు. అయితే స్పష్టమైన నివేదికలు అందించకపోవడం కొసమెరుపు.

డిప్యూటీసిఎం'భట్టివిక్రమార్క' యోచనలో ప్రాజెక్టు : మధిర నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రబాగాన నిలపాలన్న లక్ష్యం ఆలోచన ఉన్న డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క మడుపల్లిలో ఏర్పాటుచేయతలపెట్టిన లెదర్‌పార్క్ విషయమై అధికారులతో ఇటీవలి చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటికే 89 ఎకరాల్లో ఇండస్ట్రియల్‌పార్క్ ఏర్పాటుదిశగా త్వరలోనే భూమిపూజ చేస్తానని వెల్లడించిన ఆయన, గతంలోని ప్రాజెక్టు రిపోర్ట్‌పై లోతైన అధ్యయనం చేయడం తో పాటు చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు పరిధిలో ప్రత్యేక నిధులతో ఈప్రాజెక్టుకు అనుమతులను త్వరలోనే మంజూరు చేయనున్నారని విశ్వసనీయ సమాచారం. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేయడం ద్వారా ఈప్రాంతంలో పారిశ్రామికీకరణ చేయాలన్న తపనతో ఉన్న ఆయన దళితసామాజికవర్గానికి మేలు చేసే ఈప్రాజెక్టుపై దృష్టిసారించడం నిజంగా హర్షించదగిన అంశమే.

# మొక్కలు నాటడమేలా...? నరికించడమేలా...?

**ఆలోచనలేని పనులతో ఆర్థిక భారం.**

**10 నుండి 15 లక్షలు ప్రభుత్వ ధనం మట్టిలో పోసిన పన్నీరు..?**

**కోనోకార్పస్ మొక్కలు పూర్తిగా తొలగించిన దమ్మపేట పంచాయతీ**

దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :

మొక్కలు నాటండి - అవి మానవాళికి సర్వదా ఉప యోగాన్ని స్తాయని ఆనాడు రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటించారు. వాటిని కాలక్రమేణా విద్యుత్ లైన్లకు అడ్డుగా వస్తున్నాయని మరలా తొలగిస్తున్నారు. మొక్కలు వేయడం మరలా వాటిని నరికివేయడం అంతా అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. ఇందుకు అయ్యే ఖర్చులు ఏమైనా వందలతో సరిపోతాయా...? లేదుకదా. లక్షల్లో ఖర్చులు చూపుతారు. మరి వాటివలన ఉపయోగం లేదని తెలిసి ఎందుకు వేస్తున్నారో..? మరెందుకు తొలగిస్తున్నారో అనాలోచితంగా చేస్తున్న ప్రభుత్వ పనులతో ఒక్కో పంచాయితీలో లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లితున్నట్లు గ్రామస్థులు కొందరు చర్చించుకుంటున్నారు. ఏదైనా ప్రజా ధనాన్ని ఖర్చు చేసేముందు అధికారులు లేదా ప్రజా ప్రతినిధులు ఐనా సరే ఒకటికి నాలుగు సార్లు ఆలోచన చేసి భవష్యత్తు తరాలకు ఉపయోగపడే పనులు చేయాలంటూ స్థానికంగా ఉన్న గ్రామ పెద్దలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు జరిగేటప్పుడు రోడ్డు వెడల్పునకు కావాలసిన భూమిని సేకరించడానికి ఆనాడు ఆర్ అండ్ బి అధికారులు ఎన్నో తంటాలు పడ్డారు. రోడ్డుకు దగ్గరలో ఉన్న గృహ యజమానులు ఎంతో విలువైన ఇండ్ల స్థలాల భూములను కొంతమేరకు ఇచ్చి నష్టపోయారు. తర్వాత రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కోసం పదుల సంఖ్యలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఆనాడు కాంట్రాక్టర్ కోసం పనులు హడావిడిగా చేయించారు. ఇప్పుడవి ఎందుకు పనికిరానివిగా దర్శనమిస్తున్నాయి. ఎందుకంటే వాటిపైనే ఎందరో శాశ్వత నిర్మాణాలు చేపట్టి డ్రైనేజి వ్యవస్థను శుభ్రపర చడానికి వీలు లేకుండా ఆక్రమణకు పాల్పడ్డారు. దీనిపై స్పందించరు.

**మొక్కలు నాటడమేలా...? నరికించడమేలా...?**

రోడ్డు వెడల్పు చేసిన క్రమంలో మధ్యలో డివైడర్ నిర్మించారు. దానిని ఎత్తు తక్కువుగా నిర్మించడం వలన దాదాపుగా ప్రమాదాలకు అనువుగా వ రా ం . దానిలో మట్టిని నింపి





పంచాయితీ చేత మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టారు. మొక్కలు కొనుగోలు చేయడం, వాటిని కూలీలతో నాటించడం వంటి పనులకు పంచాయితీ ధనాన్ని వృధా చేశారు. ఆ తర్వాత వాటి మెయింటినెన్స్ కు , చుట్టూ ట్రీగార్డ్స్ ఏర్పాట్లు, స్టిక్స్ ప్రతి రోజు వాటికి నీటి సరఫరా అంటూ మరి కొంత ధనం వృధా. దాదాపుగా రెండు సంవత్సరాలు దాటినా వేసిన మొక్కలు ఎత్తుగా పెరగడం లేదని వాటిపి తొలగించాలని మరొక నిర్ణయం చేశారు. అప్పుడు క్రొత్తగా వచ్చిన మరొక పంచాయితీ కార్యదర్శి తన అత్యుత్సాహంతో వాటిని పూర్తి గా తొలగించారు. అంతేకాదు నాటిన మొక్కలు పెరగక పోవడానికి గల కారణం వాటి వేర్లు భూమిలోపలికి చొచ్చుకు పోలేదంటూ భావించి డివైడర్ మధ్యలో పోసిన మట్టిని జెసిబిల ద్వారా పూర్తిగా తీయించారు. ఇందుకు కొంత ఖర్చు వృధా. మరలా డ్రిల్లింగ్ మిషన్ లను తీసుకువచ్చి వాటి సహాయంతో టెక్నికల్ వర్క్ చేస్తున్నంత హడావిడి చేసి డివైడర్ మధ్యల్లో మొక్కలు నాటేందుకు కందకాలు తీయించారు. వాటిలో ఎందకు పనికి రాని, మానవాళికి హానికలిగించే కోనో కార్పస్ వె ు క్క ల న్ ు నాటించారు. దీనికి మరికొంత ఖర్చు వృధా. మరలా వీటికి చుట్టూ యధా మామూలే. ట్రీ గార్డ్స్, వర్కర్స్, మెయింటినెన్స్ ఇలా ప్రతీదీ ఖర్చే కధా. ఇది చాలదన్నట్లుగా స్క్వైర్ పైపులతో ఫెన్సింగ్ వేయడం. ఇలా ఎవరికి తీచిన రీతిలో వారు ఇష్టానుసారంగా పంచాయితీ ధనాన్ని ఎందుకు పనికిరాని డివైడర్ పై మొక్కల పెంపకానికి వృధా చేశారని స్థానిక మేధావులు, గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇజియస్ పనుల ద్వారా డివైడర్ పై ఉన్న అతి చిన్న మొక్కలను సైతం కూలీలను పెట్టించి తీయించారు. వారికి ప్రతిరోజూ మస్టర్లు వేస్తూ పనికి రాని పనులు చేశారంటూ గ్రామంలోని యువకులు కొందరు ఆరోపిస్తున్నారు. ఇదంతా పంచాయితీ ధనం వృదా గా యువకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కోనో కార్పస్ మొక్కల వలన శ్వాసకోశ వ్యాధులు ప్రభలే అవకాశాలున్నాయని ఇప్పటికి కళ్ళు తెరిచిన అధికారులు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ సూచన మేరకు వాటిని పూర్తిగా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఇది కూడా వృదాఖర్చే కధా.

**డివైడర్ ఎత్తుపెంచి, ఆహ్లాదకరమైన మొక్కలు పెంచాలి :**

పట్టణ కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు కాబడిన సంగతి అందరికీ తెలిసిందే. మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆనాడు సెంట్రల్ లైటింగ్ పనులకు కొబ్బరికాయ తో శ్రీకారం చుట్టారు. కొద్దిగా పనులు చేశాక అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. ఆ తర్వాత సెంట్రల్ లైటింగ్ పనుల గురించి ఆలోచించిన వారే కంటికి కానరాలేదని ప్రతి పక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుత ఎంఎల్‌ఏ ఈ విషయం పై స్పందిస్తూ ముందుగా డివైడర్ ఎత్తు పెంచాలన్నారు. ఆ తర్వాత డివైడర్ మధ్యలో మొక్కలను పెంచే విధంగా వివిద రకాలైన ఆహ్లాద మొక్కలు, చక్కని అందాన్ని ఇచ్చే విధంగా పుష్పాల మొక్కలను పెంచాలని అధికారులకు సూచించినట్లు అధికార పార్టీ నాయకులు కొందరు వెల్లడించారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ పనులు చేసే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచన చేసి అట్టి పనుల వలన భవిష్యత్తులో దాదాపుగా ఎటువంటి ఇబ్బంధులు లేకుండా, ప్రజలకు నష్టం వాటిల్లకుండ పనికి వచ్చే విధంగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

# తలసేమియాపై సంకల్ప పోరాడుతోంది





**- అన్ని విధాలుగా అండగా ఉంటాం**

**- వ్యాదిగ్రస్తులను నార్మల్‌గానే చూడాలి**

**- సమాజంలో ఈ వ్యాదిపై అవగాహన పెరిగింది**

**- ఈ వ్యాదితో బాధపడుతున్న వారు అనేక రంగాల్లో రాణిస్తున్నారు**

**- అటవీశాఖాధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్**

కార్పొరేషన్, జులై 10, ప్రభాతవార్త:

తలసేమియా వ్యాది సోకిన పిల్లల భవిష్యత్తు కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఎంతగానో పాటు పడుతోందని అటవీశాఖాధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్ అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో ఖమ్మంలోని సంస్థ కార్యాలయంలో తలసేమియా చిన్నారులకు బ్యాగ్‌లు, నోట్‌బుక్స్, మందులు ఇతర సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎఫ్‌వో సిద్దార్ధ విక్రమ్‌సింగ్ మాట్లాడుతూ తాను 2016లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ పరీక్షలు రాసే సమయంలోనే తలసేమియా వ్యాదిపై ఒక అవగాహన వచ్చిందని తెలిపారు. తాను రాయాల్సిన పరీక్షలకు సంబంధించి సైన్స్, బయలాజికల్ సబ్జెక్టుల్లో తలసేమియా వ్యాది గురించి ఉన్నదని పేర్కొన్నారు. తలసేమియా వ్యాది ఉంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువ అవుతుందని దీంతో ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. మన దేశంలో ఈ వ్యాది చాలా మందికి ఉందని అలాగే యుకే అమెరికాల్లో కూడా ఉందన్నారు. అయితే గతంలో ఈ వ్యాదిపై అంతగా అవగాహన లేదని, ఎవరికైనా తలసేమియా ఉంటే తల్లి ద్వారానే సంక్రమించిందని నిందించేవారన్నారు. అన్ని రిసెర్చ్‌లు అయిన తర్వాత ఇందుకు గల కారణాలు కనుగోన్నారన్నారు. ఈ వ్యాది ఉన్న అనేక మంది పెద్ద పెద్ద రంగాల్లో రాణించారని, వారిని స్పూర్తిగా తీసుకోవాలన్నారు. సినీనటుడు అమితాబ్ బచ్చన్‌కు, టెన్నిస్ ప్లేయర్ పిట్ సంప్రాస్‌కు తలసేమియా కారియర్‌లని తెలిపారు. తలసేమియాలో మైనర్, మేజర్ అనే రెండు రకాలున్నాయని, మైనర్ ఉంటే ఏ ఇబ్బంది ఉండదన్నారు. అయితే పెళ్లి ముందు టెస్ట్ చేయిస్తే సరిపోతుందని తెలిపారు. తలసేమియా ఉన్న అమితాబ్ బచ్చన్ కుటుంబంలో అభిషేక్ బచ్చన్‌కు ఇతర సభ్యులకు తలసేమియా రాలేదన్నారు. ఎందుకంటే ఆయన భార్య జయబచ్చన్‌కు లేకపోవడంతో ఆ వ్యాది కుటుంబంలో రాలేదని వివరించారు. ఖమ్మం పెద్ద జిల్లా అని, ఇక్కడ 15లక్షల వరకు జనాభా ఉన్నారన్నారు. తలసేమియా వ్యాది గురించి కలెక్టర్ డిఎంహెచ్‌ఓలతో మాట్లాడతానని, అలాగే సింగరేణి వంటి కంపెనీలతో మాట్లాడి తలసేమియా వ్యాదితో బాధపడే పిల్లలకు అండగా ఉండేలా చూస్తామన్నారు. తలసేమియా పిల్లలకు సేవ చేయడంతో సంకల్ప స్వచ్ఛంద సంస్థ అద్భుతంగా పనిచేస్తోందని కొనియాడారు. అయితే వ్యాదిగ్రస్తులైన పిల్లలతో అందరూ కలిసిపోవాలని, వారితో నార్మల్‌గానే మాట్లాడాలని వారి వ్యాదిని గుర్తుచేసేలా ప్రవర్తించవద్దన్నారు. వారు ఆటలు, పాటల పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. అటవీశాఖ తరుపున రక్తదాన శిభిరం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్ వితరణగా అందజేసిన భాగ్య, మమత అనురాధలకు సంస్థ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, ఎఫ్ఆర్‌వో బెల్లం రాధిక, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, సభ్యులు ఉదయ్‌భాస్కర్, అనిత, ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలు పరిష్కరించాలి

**పినపాక ఎమ్మెల్యే పాయంకు**

**సీపీఐఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా)**

**నాయకులు వినతి**

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 10 : పినపాక నియోజకవర్గంలో సాగునీరు, విద్యుత్, రోడ్డు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. పినపాక ఏజెన్సీలోని అనేక



గ్రామాల్లో రోడ్లు సరిగా లేవని, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని సమస్యలన్నింటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, మధుసూదన్‌రెడ్డి, కొమురం శాంతయ్య, గొగ్గల వెంకటేశ్వర్లు, బొర్ర వెంకన్న, ఈసం చంద్రన్న, పూనెం లక్ష్మన్న, జగన్, కృష్ణ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌సి పరీక్ష తేదీని పొడిగించాలి

కరకగూడెం,(ప్రభాతవార్త):



డిఎస్సీ పరీక్షతేదీని పొడగించాలని గురువారం తెలంగాణ బిఆర్ఎస్‌పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కరకగూడెం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం నాయకులు గుడ్ల రంజిత్ మాట్లాడుతూ..మా ఔత్సాహిక ఉపాధ్యాయులకు మరింత మెరుగైన ప్రిపరేషన్ అందించడానికి డిఎస్సి పరీక్ష తేదీని రెండు. మూడు నెలలు పొడగించాలని అన్నారు. గౌరవ పరమైన ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించాలనే లక్ష్యంతో చాలా మంది యువతకు డిఎస్సి పరీక్ష కీలకమైన మైలురాయి. వివిధ పరిస్థితుల మరియు కొనసాగుతున్న విద్యా పరమైన సవాళ్ల కారణంగా గణనీయమన సంఖ్యలో విద్యార్థులు ప్రస్తుత కాల పరిమితిలో సిద్ధం కావటానికి కష్టపడుతున్నారు. వారి మానసిక వత్తిడి శారీరక శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం డిఎస్సి పరీక్ష తేదీని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్ల రంజిత్, రావుల సోమయ్య, నర్సింహారావు తధితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాపాడాలి

కరకగూడెం,(ప్రభాతవార్త):




కరకగూడెం మండల సిఐటియు కమిటీ అధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ కార్మిక హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ నాగప్రసాద్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయు నాయకులు కొమరం కాంతారావు మాట్లాడుతూ..స్కీమ్ వర్కర్లుగా ఉన్న అంగన్‌వాడీలు, ఆశాకార్యకర్తలు, మిడ్‌డేమీల్, వివోఏ, ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు..పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి చావు తప్పి కన్ను లొట్ట పోయిన విధంగా అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపైన దాడి చేస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలు వేగవంతం చేసిందని విమర్శించారు. జాతీయ సంపదను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు బొగ్గుబ్లాక్ల వేలం ప్రారంభించిదని దీనివల్ల బొగ్గు పరిశ్రమ మరియూ బొగ్గు అదారిత విద్యుత్ ఇతర ఉత్పత్తిరంగాలు దెబ్బతిని పోతాయన్నారు. లేబర్ కోడ్‌లను అమలు చేయటం ద్వారా కార్మిక హక్కు లన్నీటిని బలహీన పరుస్తున్నారని సిఐటీయు విమర్శించింది అన్నారు.

## సింగరేణి కార్మికులకు ఫాం-16 వెంటనే ఇవ్వాలి

**మణుగూరు ఏరియా సీఐటీయూ**

**బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం**

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 10 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి కార్మికులకు ఫా-16 వెంటనే ఇవ్వాలని ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ వి.వెంకటరత్నం అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు ఫా-16 కార్మికులకు అందజేయకపోవడం ఇది ఏరియా అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇన్‌కాంట్యాక్స్ డిపార్టుమెంటు ఫాం-16 ఫైల్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## కార్మికుల పక్షాన కాంగ్రెస్ నిజమైన వైఖరి ప్రదర్శించాలి

**కాంగ్రెస్, బీజేపీ దొందు దొందే**

**మణుగూరు కార్మికుల డిమాండ్స్ డేలో నెల్లూరి నాగేశ్వరరావు**

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 10 :



రాష్ట్రంలో కాంగ్రెస్ కార్మికుల పక్షాన తన నిజమైన వైఖరి ప్రదర్శించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ రెండు దొందు దొందే అని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గద్దెనెక్కే ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తొలుత 24 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డికి అందజేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, వి.వెంకటరత్నం, టీవీఎవీ ప్రసాద్, లక్ష్మణ్‌రావు, నాగేశ్వరరావు, దుర్గారావు, మల్లేశ్వరీ, రమణ, సులోచన, రమేష్, రాణి, సుధాకర్, సాంబయ్య, శ్రీను, అరుణ, శైలజా, రవి, హేమంత్‌రావు పాల్గొన్నారు.

## కోల్ బ్లాక్‌ల వేలం రద్దు చేసే వరకు పోరాటం

**మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**దీక్షలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 10 :



కేంద్ర ప్రభుత్వం సింగరేణి కోల్ బ్లాక్‌ల వేలం రద్దు చేసే వరకు పోరాటం నిర్వహిస్తామని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరసన నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని కోల్ బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న జీఎం ఆఫీసు ముట్టడిలో ఏరియా కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు రాంనర్సయ్య, నాగరాజు, సురేందర్, గంగాదర్‌రావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, శరత్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సతీష్, ప్రతాప్, నిఖిల్, నర్సయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 10 :




ఈ నెల 11న ఇల్లందులో అమరుడు విశ్వనాథం సంతాప సభ నిర్వహించనున్నట్లు, ఈ సంతాప సభకు ఐఎఫ్‌టీయూ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరుతూ సంతాప సభ పోస్టర్‌ను స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, రవి, భద్రయ్య, నాగేశ్వరరావు, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు స్ప్రే

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 10 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గొల్ల కొత్తూరు గ్రామంలో దోమల మందు స్ప్రే నిర్వహించారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో రాంప్రసాద్, ఈశ్వరీ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను కలిసిన ఎస్సైలు

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 10 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును బుధవారం ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మణుగూరు ఎస్సై రంజిత్, ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్, బూర్గంపాడు ఎస్సై రాజేష్‌లు కలిసి పూల మొక్కలు, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు పాయం ప్రారంభోత్సవం




పినపాక, జులై 10, ప్రభాతవార్త

అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానికుల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని పినపాక, సీతంపేట, బోటిగూడెం గ్రామ పంచాయతీల్లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అదేవిధంగా మారేడుగూడెం గ్రామంలో పర్యటించి ఆయన ప్రజలను కలిసి స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు పాలచెరువు, వసంతరావు కుంట వరదనీరు గ్రామంలోకి రావడంతో తమ ఇండ్లు ముంపునకు గురి అయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలపడంతో వరద నీరు గ్రామంలోకి రాకుండా కాలువకు ఇరువైపులా కట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ పాఠశాలకు సిసి రోడ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి రూ. 80 లక్షలతో నిర్మించిన నూతన బ్రిడ్జి, రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో నూతనంగా రూ.కోటి 60 లక్షలతో నిర్మిస్తున్న ఆస్పత్రి భవనాన్ని పరిశీలించి అన్ని వసతులతో ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఆస్పత్రిలో ఇంకా మిగిలిన వసతులకు కావాల్సిన నిధులకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదిక తనకు పంపించాలని ఆదేశించారు. ఆస్పత్రి భవనం నిర్మాణం త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్, ఇన్‌పేషంట్ వార్డులను పరిశీలించి అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వైద్య సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమయ పాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రి సిబ్బంది పలు సమస్యలు తెలపడంతో వెంటనే జిల్లా వైద్యాధికారితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా వైద్యాధికారితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పినపాక పాఠశాలను సందర్శించారు. గతంలో నిర్మించిన తరగతి గదులు కుంగిపోయి పగిలి పోవడంతో వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలకు ప్రహరి గోడ, బ్రిడ్జి నిర్మాణం చేయించాలని ఉపాధ్యాయులు కోరగా ఎంత మేరకు నిధులు అవసరం అవుతాయో వివరాలు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కోసం కోట్ల రూపాయల ఖర్చు చేసి పాఠశాలలు, ఆస్పత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి నిర్మాణంలో నాణ్యత లోపం వల్ల తొందరగా శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. వెంటనే మరమ్మతులు చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. సీతంపేట, బోటిగూడెం గ్రామ పంచాయతీలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన సిసిరోడ్డు, కల్వర్టులను ప్రారంభించారు. గ్రామస్తులు తాగునీటి సమస్య ఉందని తెలపడంతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట సూర్య నారాయణ, ఎంపిడిఓ రాఘవరావు రామకృష్ణ, ఏడూళ్ల బయ్యారం ఎస్‌ఐ రాజ్‌కుమార్, ఎంపిఒ వెంకటేశ్వర్లు, విద్యుత్ ఏఈ కావ్య, పిఆర్ ఏఈ రైనాల్, ఆర్‌ఐ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గొడిశాల రామనాధం, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, నాయకులు కొర్సా ఆనంద్, ఉడుముల రవీందర్ రెడ్డి, తొలెం కళ్యాణి, గొగ్గల నాగేశ్వరరావు, కొండేరు పుల్లయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, పరిమి వెంకటేశ్వర్లు, నవ్వాతి శ్రీను, అచ్చా నవీన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నీటమునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

### క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్కార్‌కు నివేదిస్తాం
### ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తాం
### ఎమ్మెల్యే డా. రాఘుమయి




సత్తుపల్లి, జులై 10, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలంలో మంగళవారం 3గంటలపాటు ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురిసిన వర్షానికి పలు గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంట పొలాలను ఎమ్మెల్యే డా. మట్టా రాఘుమయి దయానంద్ రైతులతో కలిసి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సత్తుపల్లి మండలంలో మంగళవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు కురిసిన కుండ పోత వర్షానికి గత 10 రోజుల క్రితం వేసిన వరి పొలాలు ఈ వరద తాకిడికి జలమయమై వరి నారుతో సహా వరి మళ్లు సైతం పెద్ద పెద్ద గండ్లు పడి కొట్టుకుపోవడంతో రైతన్నకు కోలుకోలేని దెబ్బతగిలింది. మండలంలోని పాకలగూడెం, బేతుపల్లి, కిష్టాపురం, తుంబూరు తదితర గ్రామాలకు చెందిన రైతుల వరి పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే రైతులతో కలిసి జరిగిన నష్టాన్ని చూసి ఆమె తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు. వర్షం ప్రభావం వల్ల ఏఏ గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలన చేయించి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆమె అన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలైన తుంబూరు, కిష్టాపురం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఆమె అక్కడి నుండే ఉన్నత స్థాయి అధికారులకు ఫోన్ ద్వారా నష్టాన్ని వివరించారు. జిల్లాకు చెందిన మంత్రులైన ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి నష్ట పోయిన రైతులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే డా. మట్టా రాఘుమయి దయానంద్ హామీ ఇచ్చారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, రైతులు తదితరులున్నారు.

# జయహో రామానుజ చిత్రంలో సత్తుపల్లి వాసి "బొమ్మారెడ్డి"

## రేపే నాలుగు భాషల్లో విడుదల కానున్న చిత్రం




సత్తుపల్లి, జులై 10, ప్రభాతవార్త:

నిర్మాత సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా జయహో రామానుజ చిత్రంలో సత్తుపల్లి పట్టణానికి చెందిన జానపద నృత్య కళాకారుడు,గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి శివుని పాత్రలో నటిస్తు ఈనెల 12వ తేదీన విడుదల కానున్న ఈ చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నటువంటి ఈ చిత్రంలో తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో అమెరికా నటి దోశర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా, సుమన్, ప్రవళ్లికలు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం మహిళలను గౌరవించాలని, కుల మతాలకు అతీయుతంగా ఉంటూ మానవాళి ఐక్యమత్యంగా ఉండాలనే సందేశాన్ని ఇచ్చిన గొప్ప గురువాణ భగవత్ శ్రీ రామానుజచార్యులు వారిని ఆయన గొప్పతనం ఈ తరం వారికి తెలియాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందించారని, ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు నిర్మాత, దర్శకులు ప్రవళిక కృషి చే స్తున్నారని ప్రేక్షకులు వీక్షించి చిత్రం విజయవంతానికి కృషి చే యాలని, చిత్రంలో శివుని పాత్ర పోషించిన గిన్నీస్ బుక్ ఆఫ్ గ్రహీత బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి ఆకాంక్షిస్తున్నారు. ఈ చిత్రంలో సత్తుపల్లి వాసి బొమ్మారెడ్డికి అవకాశం కలిగినందుకు వివిధ స్వచ్ఛంధ సంస్థలకు చెందిన వారు, రాజకీయ నాయకులు, విద్యా వేత్తలు తదితరులు బొమ్మారెడ్డిని అభినందిస్తున్నారు.

## నృత్య పోటీల్లో సత్తుపల్లి విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి, జులై 10, ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడలో మూడు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య పోటీల్లో సత్తుపల్లి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈనెల 7,8,9 వ తేదీల్లో కాకినాడ నృత్యాంజలి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగిన ఈ నృత్య పోటీల్లో సత్తుపల్లికి చెందిన వివంఆర్ ఆర్ట్స్ అకాడమీ నుండి ఆరుగురు చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలో బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ చిన్నారులకు శిక్షణ ఇచ్చిన విద్యాచారిణి అనూష బహద్దూర్ విజేతలుగా నిలిచిన ఆరాధ్య, వేద్య, యశ్విత, నందన , సహస్ర, దైవికలను బుధవారం విశ్వశాంతిలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మరియు సృజనా సాహితి సంస్థ నవరత్నా కళాపరిషత్, లైవ్ సేవా సంస్థ నిర్వాహకులు పాల్గొని అభినందించారు.

# రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనక్‌ప్రసాద్‌కు సన్మానం

రుద్రంపూర్, జులై 10 - ప్రభాతవార్త:

ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శిగా, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్‌గా ఉన్న జనక్‌ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్‌లోని నారాయణగూడలో ఉన్న ఐఎన్టఈయూసీ కార్యాలయంలో మర్యాద



పూర్వకంగా కలిసి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, సత్తెం "పాపా, శనిగరపు కుమార్, నటరాజ్, డి.శంకర్ బాబు, రామా రావు, గౌస్, క్రాంతి కుమార్‌లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు కావలెను-పాఠశాలకు తాళం!!

## రోడ్డెక్కిన విద్యార్థులు.. గ్రామస్థులు

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లుగా ఉపాధ్యాయులు లేరని ఇలాంటి పాఠశాలలో విద్యా బోధన ఎలా కొనసాగించాలంటూ విద్యార్థులు, గ్రామస్థులు తమదైన శైలిలో నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకూ 115 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతుల కంటే ముందు 8 మంది ఉపాధ్యాయులు ఆ పాఠశాలలో ఉండగా ఇప్పుడు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులకే పరిమితమైంది. అందులోనూ ఒకరు పాఠశాల మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కావడం గమనార్హం. ఆ కాంప్లెక్స్ పరిధిలోని 15 పాఠశాలలు పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతతో పాటు తరగతుల నిర్వహణ కూడా సంబంధిత ప్రధానోపాధ్యాయుడే నిర్వహించాలి. తాజాగా బుధవారం జిల్లాలో సమీక్ష సమావేశానికి






ప్రధానోపాధ్యాయులు హాజరు కాగా పాఠశాలకు ఒక్క ఉపాధ్యాయుడే హాజరయ్యారు. దీంతో తమ ఆవేదనను ఎలా అయినా వ్యక్తం చేయాలని గ్రామస్థులంతా పాఠశాలకు తాళం వేసి విద్యార్థులతో సహా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థులతో జిల్లా విద్యాశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడించి జిల్లా విద్యాశాక అధికారి మూడు రోజుల్లో పాఠశాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఉపాధ్యాయులను పంపిస్తామని చెప్పడంతో గ్రామస్థులు నిరసనను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో పుట్టా సత్యం, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ పిల్లలను రోడ్డెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం: మెచ్చా

ఆఖరికి స్కూల్ పిల్లలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డెక్కించిందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గుమ్మడవల్లి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులే ఉండటం మిగతా వారు లేక పోవడంతో విద్యార్థులు రోడ్డెక్కారని, నెలరోజులు కావస్తున్నా ఉపాధ్యాయులు లేక పోవడం సిగ్గుచేటు అని మెచ్చా అన్నారు. పిల్లల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదని వెంటనే పాఠశాలలో ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# ఆర్భాటం ఒకపక్క... నిర్లక్ష్యం మరోపక్క..!!

అశ్వారావుపేట టౌన్, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమం అంటూ ఆర్భాటాలు సంబురాలు చేస్తూ అనేక చోట్ల మొక్కలు నాటే కార్యక్రమాలను మనం చూస్తూ ఉన్నాం. కాని ఈ కార్యక్రమాలు ఆరంభ సూరత్వమే తప్ప ఆచరణకు నోచుకోని కార్యక్రమాలుగా మిగిలిపోతున్నాయి. ఇందుకు నిలువెత్తు నిదర్శనం అశ్వారావుపేట నడిబొడ్డున ఉన్న బస్టాండ్‌లో ఇటీవల కాలంలో నాటిన మొక్కలను చూస్తే ఇట్టే చెప్పేయవచ్చు. శాసన సభ ఎన్నికల అనంతరం స్థానికంగా గెలిచిన ప్రజాప్రతినిధులు బస్టాండ్ ఆవరణ మొత్తాన్ని శుభ్రం చేస్తున్నట్లు, మొక్కలు నాటుతున్నట్లు హడావడి చేశారు. కాని సంబంధిత ఆర్‌టిసి శాఖ అధికారులు మాత్రం నాటిన మొక్కలు బస్టాండ్ ఆవరణలోని కుండీలలోని మొక్కలను కూడా పట్టించుకోలేని నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న పరిసరాలను పరిశీలిస్తే ఆర్‌టిసి అధికారులకు ఎంతచిత్తశుద్ధి ఉందో చెప్పవచ్చు. నిలిచి పోయిన ఫ్యాన్‌లు, సరైన త్రాగునీటి









సదుపాయం లేని వసతులు, ఆవరణ మొత్తంలో వర్షాకాలం వస్తే మురికి గుంటల దృశ్యాలు ఇక్కడ బస్టాండ్‌లో అనునిత్యం కనిపిస్తూ ఉంటాయి. అదే విధంగా సుదూర ప్రాంతాలు ప్రయాణం చేసే ప్రయాణీకులు తమ వెంట ఎంతో విలువైన వస్తువులను వెంట తీసుకువెళ్తూ ప్రయాణిస్తుంటారు. ఈ ప్రయాణ సమయంలో నిఘా పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు అలంకార ప్రాయంగా మారడం మరో మచ్చు తునక. నెలలు తరబడి అవి నామమాత్రంగానే ఉన్న అక్కడ ఏదైనా సంఘటన జరిగితే దానిని పరిశీలించేందుకు ఏర్పాటు చేయబడ్డ సిసి కెమేరాలు లేక పోవడం దయనీయ కరమైన పరిస్తితి అని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థల పరిరక్షణకు చుట్టూ ప్రహరీ చేసుకున్న సంబంధిత అధికారులు బస్టాండ్ ప్రాంగణ పర్యవేక్షణపై మాత్రం ఎందుకు దృష్టి చూపించడం లేదో అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆర్‌టిసి అధికారులు స్పందించి బస్టాండ్‌లోని సిసి కెమేరాలను పునఃనిర్మించాలని, ప్రయాణీకులకు భద్రతతో పాటు సౌకర్యాలు కల్పించాలని, మొక్కలపై నిరంతర పర్యవేక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులకు బుక్స్, కంబాక్స్‌లు పంపిణీ



దమ్మపేట, జూలై 10 (ప్రభాతవార్త): మండలంలోని మారుమూల పాఠశాలల విద్యార్థులకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, కంబాక్స్‌లను పంపిణీ చేశారు. నాచారం, రాళ్ళంబంజర, తొట్టిపంపు, ముకుందాపురం గ్రామాల పరిధిలో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ళ సుధారాణి వీటిని పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చక్కగా చదువు కోవాలని, , కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను పనులకు పంపకుండా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి గ్రామస్థుల వినతి



దమ్మపేట, జూలై 10 (ప్రభాతవార్త): మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి ప్రజలు పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. పంచాయతీ పరిధిలోని కరెంట్ సబ్ స్టేషన్ ఎదురుగా గల అబ్దుల్ కలామ్ వీధిలో ఉంటున్న వారికి వీధి దీపాలు, మంచినీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్షం పడినప్పుడు మురుగు నీరు గృహాల్లోకి వస్తుందని కావున ఈ సమస్యలను పరిష్కరించాలని అబ్దుల్ కలామ్ వీధి వాసులు కోరారు. ఈ విషయంపై కార్యదర్శి సానుకూలంగా స్పందించారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



దమ్మపేట, జూలై 10 (ప్రభాతవార్త): అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు, మధ్యాహ్నభోజన కార్మికులకు కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి కనీస వేతనం రూ.28వేలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు కొప్పుల శ్రీను మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులు ప్రజలకు ఎన్నో ఏళ్ళుగా సేవలు అందిస్తున్నప్పటికి పాలకులు మాత్రం వీరిపట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీలకు పదవీవిరమణ పేరుతో అతితక్కువ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, ఆశాలకు పరీక్ష పెట్టే నిర్ణయం చేయడం అంటే వీరిని ఇంటికి పంపించడమే అని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ రామకృష్ణ, సూరమ్మ, జ్యోతి, శాంతి, సునీత, రజని, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గండుగులపల్లిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక



దమ్మపేట, జూలై 10 (ప్రభాతవార్త): నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గల రైతువేదికలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిజిఎన్‌పిడిసిఎల్ చైర్ పర్సన్ వేణుగోపాల చారి పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. సంబంధిత సమస్యలను ఈ వేదికలో సత్వరమే పరిష్కరించి తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాగా రైతులు విద్యుత్ శాఖకు సంబంధించి ఖాళీలను భర్తీ చేయాలని, పామాయిల్ తోటలలో ఉన్నటువంటి విద్యుత్‌లైన్‌లను మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె రమేష్, చరణ్‌దాస్, నరేందర్, పాల్వంచ డిఇ నందయ్య, ఎడిఇ బి వెంకటేశ్వర్లు, ఎఇలు మహేష్, సాయి కిరణ్, సంతోష్, వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేట కాంప్లెక్స్‌లో వనమహోత్సవం

అశ్వారావుపేట టౌన్, జూలై 10 (ప్రభాతవార్త): అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని నెహ్రూనగర్ పాఠశాలలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక్కో మీటర్‌లో బెడ్‌లు ఏర్పాటుచేసి పలు రకాల మొక్కలు నాటారు. మొక్కలు సంరక్షించే బాధ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేబివద్దు తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి ప్రభుత్వ నర్సరీ నుండి మొక్కలు తెప్పించి పాఠశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు సంధ్య, బేబిరాణి, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# రహదారి మార్గాన్ని ఆక్రమించారని తహాశీల్దార్‌కు వినతి

**కారేపల్లి, జూలై 10,, (ప్రభాతవార్త) :**

వ్యవసాయ భూములకు వెళ్ళు రహదారి ఆక్రమించారని మాణిక్యారం గ్రామానికి చెందిన బాధితురాలు సునావత్ చిన్నా బుధవారం సింగరేణి మండల తహాశీల్దార్ సంపత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. దీనికి సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం మాణిక్యారం పంచాయితీ రూప్లాతండా గ్రామానికి చెందిన చిన్నాకు సర్వే నెంబర్ 10/ఆఉ1/1/110/ఆ/1/1/2లో 3ఎకరాల భూమి కలదు. వ్యవసాయ సీజన్‌లో ఈ భూములలో పత్తి పంట వేశానని పేర్కొన్నారు. ఆ భూములోకి వెళ్ళుటకు గుగులోతు వెంకటేష్ అనే వ్యక్తి భూమి పక్కనుంచి వెళ్ళవలసి ఉన్నది. ఈ నేపథ్యంలో రహదారి మార్గం కోసం రైతులు వినియోగించే భూమిలో వెంకటేష్ అడ్డుగా కంచి వేశాడన్నారు. వాస్తవంగా వెంకటేష్‌కు 2ఎకరాల భూమి మాత్రమే ఉందని ప్రస్తుతం దొంకదారిలో వేయడంతో వ్యవసాయ భూములకు వెళ్ళేందుకు వీలు పడడం లేదని వాపోయారు. వెంకటేష్ తండ్రి గుగులోత్ శంకర్ ఇరువురు మాకు సమాచారం ఇవ్వకుండా మా భూమికి వెళ్ళే దారిని ముళ్ళకంచతో పూర్తిగా మూసి వేశాడన్నారు. దారి విషయంలో మా ఊరి ప్రజలతో మాట్లాడి పూర్తిగా విచారించి మాకు న్యాయం చేయాలని తహాశీల్దార్‌ను కోరినట్లు పేర్కొన్నారు. కాగా ఇప్పటికే ఈ విషంపై కారేపల్లి పోలీస్ స్టేషన్ల సైతం ఫిర్యాదు అందజేశామన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, జూలై 10, (ప్రభాతవార్త) :**

సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయితీ గోవింద్‌తండా గ్రామానికి చెందిన బానోత్ గుజిరి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి బియ్యం వితరణగా కాంగ్రెస్ నేతలు అందజేశారు. దశదిన కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల ప్రకారం సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాఖ జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్, మనియార్, జిల్లా మైనార్టీ నాయకులు మజీద్‌పాషా, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి అనీఫ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు దరావత్ వినోద్, మండల ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ, పాదిఖానా చైర్మన్ ఎస్‌కె షఫీ, ఎస్టీ సెల్ మండల నాయకులు గోపాల్ నాయక్, యువ నాయకులు తౌహీద్, పాలిక శ్రీకాంత్, హచ్చు, కోటి సైదులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యమువజన విభాగం ధర్నా

**అశ్వారావుపేట రూరల్, జూలై 10 (ప్రభాతవార్త):**



జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు, స్థానిక మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ యువజన విభాగం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది.డిఎస్సీ పరీక్షల కాల పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తూ తహాశీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, రాజశేఖర్, బజారయ్య, సోమిని రాజా రమేష్, వెంకట్, ఆనంద్, నూరి, మోటూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలి

**అశ్వారావుపేట రూరల్, జూలై 10 (ప్రభాతవార్త):**

దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపి కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కె నర్సింహారావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి ఐసిడిఎస్ కార్యాలయంలో, తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ కృష్ణప్రసాద్‌లకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గత పదేళ్ళుగా బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను లీజులకు ఇవ్వడం, అమ్మి వేయడం, ప్రైవేటీకరణ చేయ డం లాంటివి మరింత వేగవంతం పెంచిందని అన్నారు. కార్మిక చట్టాల రక్షణకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు పరీక్షలు రద్దు చేసి కనీస వేతనం అమలు చేయాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని, స్కీమ్‌వర్కర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం బల్లాలు వితరణ



**కారేపల్లి, జూలై 10, (ప్రభాతవార్త) :**

మేదరి వెంకటేశ్వర్లు జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం బుధవారం వారి కుటుంబ సభ్యులు, పలువురు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కారేపల్లి మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలోని వివిధ వీదులలో బల్లాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పాదచారుల, ప్రయాణీకుల సౌకర్యార్థం మేదరి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కారేపల్లి వీదులలో బల్లాలను వితరణ చేయడం అభినందనీయమని ప్రజాసేవలో వారు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఎలిజబెత్ రాణి, మేదరి వీరప్రతాప్ (టీనీ), మేదరి రాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజుద్దీన్, ఎండి హానీఫ్, మజీద్ పాషా, ఎస్‌కె షఫీ, సురేందర్, మనియార్, బానోత్ హీరాలాల్, దారావత్ వినోద్‌కుమార్, మేదరి సుధాకర్, నాగవెల్లి ప్రభాకర్, దుంది సైదులు, గుగులోత్ శంకర్, పిట్టల నాగరాజు, మేకల సతీష్, కన్నె నూరి, షేక్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణం కోసమే వన మహోత్సవం



**కారేపల్లి, జూలై 10, (ప్రభాతవార్త) :**

పాఠశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం నామా నాయక్ అన్నారు. మండలంలోని శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో నిర్వహజించిన వనమహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ



సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.... పాఠశాలల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తే విద్యార్థులకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మొక్కలే మానవ మొనగాడకు జీవనాధారం అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి హరిత తెలంగాణకు సహకరించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వెట్టి నుంచి విముక్తి కల్పించాలి...



**కారేపలి, జూలై 10, (ప్రభాతవార్త) :**

కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలని వెట్టి నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికులు బుధవారం కారేపల్లి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కార్మికుల కోర్కెల దినం సందర్భంగా 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వం రంగ సంస్థలు సంరక్షించాలని, ఆ సంఘటిత రంగ కార్మికులకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో తహాశాల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ సామినేని నర్సింహారావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ.... జీసీ కార్మికులకు కనీస వేతనం రూ. 25వేఉల ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలోనే కార్మికుల హక్కులను కాలరాస్తు వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. పంచాయితీ కార్మికుల 9నెలల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఎస్‌కె హుస్సెన్, బోళ్ళ కొమరయ్య, ఎం స్వరూపరాణి, అజ్మీర సుక్యా, రాంబాబు, మాలోత్ పాప్య, ఆదెర్ల గౌతమ్, ఏ శ్రీరాములు, మంగ, సుల్తాన, వెంకటేష్, జే స్వాతి, బీ అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహాశీల్దార్‌కు వినతి



**కారేపల్లి, జూలై 10,, (ప్రభాతవార్త) :**

కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం హామాలి, మధ్యాహ్న భోజనం గ్రామ పంచాయితీ ఆశ, బిల్డింగ్ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహాశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. సీఐటీయు ఆల్ ఇండియా పిలుపులో భాగంగా సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని తహాశీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ నర్సింహారావుకి వినతిపత్రం అందజేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసే గ్రామ పంచాయితీ కార్మికులకు 9నెలల పెండింగ్ జీతాలను అందజేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించి స్కీమ్ వర్కర్లని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అందించాలన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ. 28వేలు అందించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోర్డను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ- ఇది గొప్ప సువర్ణ అవకాశం





**కల్లూరు, జులై 10, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కల్లూరులో చంద్రుపట్ల రోడ్డు నందు టిజిఎం గౌడ్స్ లో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో బుధవారం 20 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను తహశీల్దార్ పులి సాంబశివుడు, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు, సిడిఏ కార్యదర్శి రెవ. పి. యెనోష్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తహశీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ నిరుపేదలకు ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశమని, అందరు మీ కుటుంబాల అభివృద్ధి కొరకై వినియోగించుకోవాలని కోరారు. సంస్థ ద్వారా ప్రతి ఒక్కరు ఆరు నెలల పాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకుని మంచి నైపుణ్యత సంపాదించుకుని మీ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయలు విలువగల కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగిందని, ఇప్పటికే మూడు బ్యాచ్‌లకు శిక్షణ కార్యక్రమం పూర్తయ్యాయని తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిరుపేదలకు అందించడం ఎంతైనా అభినందనీయం అన్నారు. ఈ శిక్షణలో పాల్గొంటున్న మహిళలు శ్రద్ధగా నేర్చుకొని మంచి నైపుణ్యం సంపాదించుకుని మీ కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని, అప్పుడే సిడిఏ సంస్థ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమని, ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రలీల ఎనోష్, కాటేపల్లి రజనీకాంత్, మాటూరి జనార్ధన్, పోట్రు కిరణ్, సేవలకు తేళ్ళూరి సంజీవరావు, సుందర్‌రాజు, టి. శాంసోను, జి. జీవన్‌కుమార్, అల్కహాలిక్స్ ఎనానిమిస్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



**తల్లాడ, జులై 10, ప్రభాతవార్త**

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి, సిమెంట్, ఐరన్, రైస్‌మిల్, గ్రామపంచాయితీ, మధ్యాహ్న భోజన, ఆశ, అంగన్‌వాడీ, మెకానిక్, భవన నిర్మాణం, కోల్డ్ స్టోరేజి, బ్రిక్స్ తదితర రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మిక వర్గాన్ని కాపాడాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పఠాన్ నాగుల్‌మీరా అధ్యక్షతన బుధవారం తల్లాడ పట్టణంలో గల పత్తి మార్కెట్ యార్డు నందు జరిగిన తల్లాడ, ఏన్కూరు ఏరియా ఐదవ మహాసభలో ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మిక సమస్యలపై ఉద్యమిస్తున్న ఐఎఫ్‌టియూ ఐదో మహాసభలు తల్లాడ పట్టణంలో నిర్వహించుకోవడం, కార్మిక వర్గం సమస్యలపై చర్చించడం జరిగిందని వారు తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడం వలన శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. ఐఎఫ్‌టియూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న మాట్లాడుతూ కార్మికుల పట్ల, కార్మిక వర్గం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయన్నారు. యావత్ కార్మికవర్గం చికాగో అమరవీరుల స్ఫూర్తితో తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా, తల్లాడ, వైరా ఏరియా అధ్యక్షులు వై. బాబు, ఏరియా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు కె. పుల్లారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, ఇఫ్టూ తల్లాడ బ్రాంచి కమిటి నాయకులు జి.నాగేశ్వరరావు, డి. రమణ, సత్యం, గురవయ్య, పెద్ద వెంకటి, రాఘవ, రామకృష్ణ, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తల్లాడ, ఏన్కూరు ఏరియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏరియా అధ్యక్షులుగా పఠాన్ నాగుల్‌మీరా, ఉపాధ్యక్షులుగా సత్యం, రమణ, ప్రధాన కార్యదర్శిగా డి. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె. లాల్‌మియా, సీహెచ్ రాఘవ, కోశాధికారిగా గార్లపాటి నాగేశ్వరరావుతో పాటు మరో పది మందిని ఎన్నుకోవడం జరిగిందని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న తెలిపారు.

## ఎక్కిరాల సుగుణమ్మకు నివాళి

**తల్లాడ, జులై 10, ప్రభాతవార్త**



ఇటీవల మృతిచెందిన మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరురాలు ఎక్కిరాల సుగుణమ్మ సంస్మరణ దినం బుధవారం జరిగింది. కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సిపిఎం మండల నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, కళ్యాణపు కృష్ణయ్య, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ నన్నేసాహెబ్, తెనాలి కృష్ణమ్మ, కట్టా దర్గయ్య, పామర్తి సత్యం, అయిలూరి రామిరెడ్డి, అయిలూరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొని సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుగుణమ్మ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశారని, ఆమె కుటుంబ సభ్యులను పార్టీ అభివృద్ధికి కృషిచేసేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు.

# స్త్రీ శక్తి భవనంలో డ్వాక్రా మహిళలకు అవగాహన



**సత్తుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:**

సత్తుపల్లి స్త్రీ శక్తి భవనంలో సత్తుపల్లి మరియు వేంసూరు మండలాకు చెందిన ఈవోఏలకు సెర్ప్ అ ంశా ఈ కార్యమ్రంలో

ఏపీడి నూరుద్దీన్, శ్రీనిధి ఆర్ఎం భీమా నాయక్, సత్తుపల్లి, వేంసూరు మండలాల ఈవోఏలు మరియు సీసీలకు సెర్ప్ అంశాలు మరియు ఎస్పీఏ రివకరీ, ఐబి లోకోస్, ప్రతి నెల జరిగే లైవ్ మీటింగ్ తదితర వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా శక్తి పథకాలు, మీసేవా కేంద్రాలు, పాడి పరిశ్రమలు, కోళ్ల పెంపకం, చేపకల పెంపకం, క్యాంటిన్ నిర్వహణపై రివ్యూ చేస్తున్న ఏపీడి నూరుద్దీన్ పాల్గొని సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి మార్చి 2014 నుండి 2023 వరకు బ్యాంకు నిల్వలు, బిఎల్ స్త్రీ నిధి పై టార్గెట్ అఛీమ్మెంట్, స్త్రీ నిధి టార్గెట్ అచీమ్మెంట్ , రెగ్యులర్ రికవరీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు సుబ్బారావు, శ్రీనివాసరావు, డ్వాక్రా ఈవో రత్న కుమారి, డిఎం జనార్ధన్‌రావు, సీసీలు శ్రీనివాస్, రామారావు, కృష్ణ, నరేందర్, షబీర్, ప్రసాద్; చెన్నారావు, భాస్కర్, ఈవోఏలు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, కాంబాక్సుల పంపిణి



**కల్లూరు, జులై 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్ధినీ విద్యార్థులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి వితరణతో రూ. 15 లక్షలు విలువచేసే స్కూల్ బ్యాగులు, కంబాక్సులు ఎంపిడిఓ చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంకిరెడ్డి సత్యనారా యణరెడ్డి, కార్యదర్శి మురళీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో వన మహోత్సవ కార్యక్రమాలు



**కల్లూరు, జులై 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో వన మహోత్సవాన్ని మండల విద్యాశాఖాధికారి దామోదర ప్రసాద్ మొక్కలు నాటి ప్రారంభించారు. మర్లపాడు, అంబేద్కర్ నగర్, కల్లూరు తదితర పాఠశాలల్లో మొక్కలను నాటి వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నివేదిత, హెచ్ఎం బాలాజీ, సోమ్లా నాయక్, సిఆర్‌పిలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## డప్పు వాయిద్యాలు, మేళ తాళల నడుమ పీర్ల సావడి దర్గా ప్రారంభం



**తల్లాడ, జులై 10, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తల్లాడలో పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన ముస్లీం సోదరుల పీర్ల సావిడి దర్గాను బుధవారం రాయల తిరుమలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, రాయల రాము, గుంటుపల్లి వెంకటయ్య, గరిడేపల్లి వెంకటేశ్వరరావు (జివిఆర్), వ్యాపారవేత్తలు నంబూరు మోహన్‌రావు, నంబూరు నారాయణరావు తదితరులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, మేళ తాళల నడుమ ఉత్సాహంగా దర్గా వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులకు పీర్ల ముజావర్ షేక్ ఈసుబ్‌తో పాటు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# చేపల సాగు మెళుకువలతో అధిక దిగుబడులు సాధించాలి

## -ఐకార్ శాస్త్రవేత్త డాక్టర్ పి.వి.రంగాచార్యులు





*నేలకొండపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):* చేపల సాగులో మెళుకువలు పాటించి మత్స్య రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా లబ్ధి పొందవచ్చునని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఐకార్ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ పి.వి.రంగాచార్యులు వెల్లడించారు. జాతీయ మత్స్య దినోత్సవంను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఐకార్ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం వారి ఆధ్వర్యంలో బుధవారం కొంగర గ్రామం నందు మత్స్య సాగు రైతులకు ప్రత్యేక అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి శాస్త్రవేత్త డాక్టర్ పి.వి.రంగా చార్యులు మాట్లాడుతూ చేపల పెంపకంలో మెలుకువలు, ఖనిజ పోషకాల ప్రాధాన్యతను ఆయన చెప్పారు. చేప పిల్లలను చెరువులో వదిలే ముందు పాటించవలసిన జాగ్రత్తల గురించి ఆయన వివరించి చెప్పారు. రైతులకు అవసరమైన జియోలైట్, లైమ్, బ్లీచింగ్ పౌడర్, సాల్ట్ తదితర ఉత్పత్తులను సంస్థ ఆధ్వర్యంలో మత్స్య సాగు రైతులకు ఉచితంగా అందచేసారు. చెరువులు, కుంటలు, ప్రవాహ నీటి వనరులలో చేపపిల్లలను వదలడం, చేపల పెంపకం, ఫీడింగ్, చేపలు పట్టడం తదితర అంశాల పై మత్స్య సాగు రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ మత్స్య రైతు పి.మురళిని ఐకార్ శాస్త్రవేత్తలు శాలువా కప్పి, ప్రశంసాపత్రంను, మొక్కను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐకార్ సిఐఎఫ్ఏ, ఆర్ ఆర్‌సి విజయవాడ శాస్త్ర వేత్తలు ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ రమేష్‌రాథోడ్, సీనియర్ సైంటిస్ట్ అజిత్ చౌదరి, పాలేరు మత్స్య పరిశోధనా అధికారి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్, కొంగర గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు ఎం.శాంతయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి వాసికి డాక్టరేట్ లభ్యం



*నేలకొండపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి గ్రామంకు చెందిన రాజపుత్ర ఉమామహేశ్వరసింగ్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి భౌతికశాస్త్రంలో పిహెచ్‌డి డాక్టరేట్‌ను అందుకున్నారు. హితం ఇంజనీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా రాజపుత్ర ఉమామహేశ్వరసింగ్ పని చేస్తున్నారు. 'ఫిజికల్,ఆప్టికల్,ఎఫ్‌టిఐఆర్ అండ్ రమన్‌స్టడీస్, గ్లాసెస్ ఫర్ రేడియేషన్ షీల్డింగ్ అప్లికేషన్స్' అనే పరిశోధన గ్రంథాన్ని సి-మెట్, హైదరాబాద్‌లో ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ వై.పురుషోత్తం పర్యవేక్షణలో పూర్తి చేసారు. ఈ పరిశోధన రేడియేషన్ షీల్డింగ్ అప్లికేషన్స్ విభాగంలో గణనీయమైన వాటాను కలిగి ఉంది. అలాగే, ఆవిష్కరణాత్మక ధృక్పధం, సమగ్ర విశ్లేషణకు గుర్తింపు పొందింది. నేలకొండపల్లి గ్రామంకు చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ రాజపుత్ర రాజారాంసింగ్, శివరాణి దంపతుల కుమారుడు రాజపుత్ర ఉమామహేశ్వరసింగ్. ఇప్పుడు రాజపుత్ర ఉమామహేశ్వరసింగ్ భౌతికశాస్త్రంలో ప్రతిష్టాత్మకమైన పిహెచ్‌డి డిగ్రీ సాధించారు.

## ప్రమాదవశాత్తు స్కూటీ దగ్ధం

*ముదిగొండ, జూలై 10 (ప్రభాతవార్త):* గోకినేపల్లి గ్రామం వద్ద గల జాతీయ రహదారి పైన బుధవారం ప్రమాదవశాత్తు డియో స్కూటీ వాహనంకు మంటలు అంటుకుని దగ్ధమైంది. నేలకొండపల్లికి చెందిన ఒక యువకుడు తన డియో స్కూటీ వాహనం పైన గోనె సంచులు తీసుకు వెళ్తుండగా సైలెన్సర్‌కు తగిలి మంటలు అంటుకుని స్కూటీ వాహనం అగ్నికి ఆహుతైంది. సదరు యువకుడు చాకచక్యంగా ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. జాతీయ రహదారి పై స్కూటీ దగ్ధం అవుతుండటంతో అటుగా వెళ్తున్న వాహనదారులు తమ వాహనాలు ఆపి మంటలలో కాలిపోతున్న స్కూటీని తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరణ చేసుకోవడంలో నిమగ్నమైనారు.



## వారణాసిలో జరిగే చండీ యాగానికి వెళ్లిన వేద పాఠశాల విద్యార్థులు

*వైరా,జూలై10,(ప్రభాతవార్త):* శ్రీభగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు సందర్భంగా వారణాసి మహాక్షేత్రంలో సహస్ర చండి సహిత అతిరుద్ర నవగ్రహ లక్ష్మీగణపతి మహామృత్యుంజయ సందర్భంగా వైరాలోని వేద పాఠశాల విద్యార్థులు బుధవారం వారణాసి వెళుతున్న సందర్భంగా వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా యొక్క ప్రాముఖ్యతను వేద పాఠశాల విద్యార్థులు వారణాసిలో జరిగే త్యాగంలో చాటి చెప్పాలని వేద పండితులు దీవెనలు భక్తులకు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ మరికంటి రాజగోపాల్, చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనన్న ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వహిస్తాను: మేకల మల్లిబాబు యాదవ్



*కామేపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):* 2014 నుండి పొంగులేటి శ్రీనన్న అనుచరుడిగా ఆయన బాటలో నడుస్తున్నానని, ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా ఆయన వెంటే ఉంటానని,రాజకీయంగా గాని వ్యక్తిగతంగా గాని శ్రీనన్న ఏలాంటి బాధ్యతలు అప్పగించినా, ఆ మాటే శిరోధార్యంగా భావించి నిర్వహిస్తానని డీసీసీబీ డైరెక్టర్,కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.బుధవారం పండితాపురంలో నిర్వహించిన ఇష్టా గోష్టి కార్యక్రమంలో పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు మల్లిబాబు యాదవ్ సమాధానం ఇచ్చారు.యాదృచ్ఛికంగా గత సంవత్సరం ఇదే రోజున పండితాపురంలో జరిగిన రాజకీయ గొడవల నేపథ్యంలో జైలుకు వెళ్లడం జరిగిందనే విషయమై ప్రస్తావించగా ఆనాడు జరిగిన రాజకీయ గొడవలలో కేవలం పొంగులేటి శ్రీనన్న అనుచరుడుగా ఉండడం వలన అక్రమ కేసులు బనాయించి మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాతనే 2006లో నాపై బాంబుదాడి జరిగిందని తెలిపారు. 2013లోకామేపల్లి జడ్పీటీసీగా ఎన్నికై ఎమ్మెల్యే కొరం కనకయ్య సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు.చావో రేవో తేల్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని, భగవంతుని ఆశీర్వాదం వలన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని, అప్పటి వరకు అధికార పార్టీ అహంకారంతో చిత్రహింసలు పెట్టినవారిని తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పొంగులేటి శ్రీనన్న విశ్వాసంతోనాకు ఏలాంటి బాధ్యతలు ఇచ్చినా తప్పక నిర్వహిస్తానని నా తుది శ్వాస వరకు పొంగులేటి అనుచరుడుగా మిగిలిపోతానని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం



*కామేపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):* కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి వివిధ రకాల మొక్కలను కళాశాల ఆవరణంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది నాటడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్ మొక్కను నాటి ప్రారంభించారు.మానవాళి మనుగడకు మొక్కలే మూలాధారం అన్నారు.పచ్చదనంను పెంపొందిద్దాం,పర్యావరణంను పరిరక్షిద్దాం అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కొండ వినోద్‌బాబు, అధ్యాపకులు వై.అనిత, కే.రేవతి, లక్ష్మీ, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, డా॥ అక్బర్ పాషా, ఎం.లాలయ్య, ఎస్‌కె కౌసర్‌సుల్తానా, లైబ్రేరియన్ ఎం.గోపాల కృష్ణ, ఎల్.రాందాస్, పి.వెంకటరత్నం, వై.శివ, పాల్గొన్నారు.



**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## గంజాయి విక్రయదారులను కఠినంగా శిక్షించాలి



*నేలకొండపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):* గంజాయిని విక్రయిస్తూ యువతను పెడత్రోవ పట్టిస్తున్న వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనాసాగరం గ్రామం నందు డివైఎఫ్ఐ గ్రామ కమిటి బృందం ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు, యువత ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన సర్వే నిర్వహించారు. అలాగే, గుట్కా, గంజాయి, మత్తు పదార్ధాల విక్రయాల పై వారు సర్వే జరిపారు. మధు మాట్లాడుతూ పిల్లలు మత్తు పదార్ధాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆయన చెప్పారు. గ్రామం నందు సర్వేలో సేకరించిన సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు నెలలో ఆందోళన జరపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనాసాగారం డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి నాగార్జున, అధ్యక్షుడు భార్గవ్, నాయకులు పులకేష్, పవన్ కళ్యాణ్, నాగేంద్రబాబు,పృథ్వీ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలి



*నేలకొండపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):* ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.అమోస్ వెల్లడించారు. అధిక సంఖ్యలో మొక్కలు నాటి హరితవనాలుగా మార్చాలని ఆయన చెప్పారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ కే.గురవయ్య, అధ్యాపకులు భరత్, సూర్యప్రకాష్, భాస్కర్, సోమేశ్వరరావు, ప్రమోదు, బాలకృష్ణ, గ్రంథపాలకు రాలు రమాదేవి, అరుణ, సూపరిండెంట్ పాషా పాల్గొన్నారు.

## టేకులతండాకు బస్సు సౌకర్యం కల్పించాలి

*కామేపల్లి, జూలై 10 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం టేకులతండాకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందించారు.విద్యా సంవత్సరం ప్రారంభమై 2నెలలు కావస్తున్న ఇప్పటివరకు గ్రామాల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు సర్వీసులను అధికారులు ఏర్పాటు చేయలేదని జిల్లా కార్యదర్శి మస్తాన్ అన్నారు.దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటి సభ్యుడు మణికంఠ, సంతోష్, కుమార్,కళ్యాణ్,జస్వంత్, నిఖిల్,సాయిరాం, గోపి,మహేష్ పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకూ భర్త నుంచి మనోర్తి

### సిఆర్‌పిసి సెక్షన్ 125 విధిగా అమలు కావలసిందే

### కింది కోర్టు తీర్పుల ఆమోదం

### సుప్రీం ద్విసభ్య ధర్మాసన ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్



అశ్వారావుపేట-ప్రభాతవార్త

మతాలకతీతంగా ముస్లిం మహిళలూ భర్తలనుంచి మనోర్తి పొందేందుకు అర్హులని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం బుధవారం తుది తీర్పు వెలువరించింది. జస్టిస్ నాగరత్న, జస్టిస్ అగస్టిన్‌జార్జ్ లతో కూడిన బెంచ్ చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించింది. ఈ కేసు తెలంగాణాదే కావడం యాదృచ్ఛికం. ముస్లిం దంపతుల మధ్య విబేధాల నేపథ్యంలో., ఫ్యామిలీకోర్ట్ (ట్రయల్ కోర్ట్) ఆ మహిళకు మనోర్తి మంజూరు చేసింది. పిటిషన్ ఫైల్ అయిన నాటి నుంచీ నెలకు రూ.10వేల మైంటెనెన్స్ చెల్లించాలని భర్తని ఆదేశించింది. సిఆర్‌పిసి సెక్షన్ 125లోని వివరణ అధ్యాయం "బి" లో చెప్పినట్లుగా మతాలకతీతంగా ఈ భరణం చెల్లించి తీరాలని ఆదేశించడం జరిగింది. దీనిపై ఆ భర్త తెలంగాణా హైకోర్టుకి అప్పీల్ చేసినా, అక్కడా చుక్కెదురైంది. ట్రయల్ కోర్టు తీర్పునే సమర్ధించిన క్రమంలో ఆతను సుప్రీంలో ఛాలెంజ్ చేశారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఈ కేసులో ఇద్దరు న్యాయమూర్తులూ బయటి న్యాయ నిపుణుల సలహా (ఎమికస్క్యూరె) కూడా సమీకరించడం విశేషం. చివరికి సుప్రీం కోర్టు "ట్రయల్-మొదటి అప్పీల్" కోర్టు తీర్పులతో ఏకీభవించింది. భర్త తన భార్య భవిష్యత్తు కోసం ఇచ్చే భరణం అనేది అదొక దాతృత్వం(ఛారిటీ) కాదని, సిఆర్‌పిసి సెక్షన్ 125 అండ్ ప్రొవిజన్స్ ఆఫ్ ముస్లిం ఉమెన్ (ప్రొటక్షన్ రైట్స్ ఆన్ డైవర్స్ ఏక్ట్ 1986) ద్వారా మతాలకతీతంగా ఈ దేశంలోని ప్రతీ ఆడవారికీ కల్పించబడ్డ రాజ్యాంగ హక్కనే విషయాన్ని మరచిపోరాదని బెంచ్ అబిప్రాయపడింది. ఐతే ఈ సందర్భంగా పిటిషనర్ (భరణం చెల్లించాల్సిన భర్త) సుప్రీం ముందు ఒక విషయాన్ని లేవనెత్తారు.

2017లో పర్సనల్ లా ద్వారా తన భార్య తన నుంచి విడాకులు పొందిందంటూ ఒక సర్టిఫికెట్‌ని సమర్పించి నప్పటికీ.,ఫ్యామిలీ కోర్టు ద్వారా చట్టపరిధిలో విడాకులు పొందితేనే తప్ప ఈ సర్టిఫికెట్‌ని సాక్ష్య ంగా పరిగణించబోమని, అంతే కాకుండా విడా కులు పొందినా ఆమె మరో వివాహం చేసు కున్నట్లు ఆధారాలు లభ్యం కానంత వరకూ ఈ ప్రొవిజన్స్ (ఎస్ట్రేంజ్డ్ వైఫ్ అయినా) వర్తిస్తాయని తీర్పు చెప్పడం గమనార్హం.

# విద్యాప్రమాణాల స్థాయిని పెంపొందించాలి

### కలెక్టర్ జితేశ్ వి పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, జూలై10 - ప్రభాతవార్త:

విద్యార్థుల్లో విద్యాప్రమాణాల స్థాయిని పెంపొందించడంలో ఉపాధ్యాయుల సమగ్రంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బుధవారం పాతకొత్తగూడెంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతు పాఠశాలల్లో తక్కువ ఖర్చుతో మౌళిక సదుపాయాల ఏర్పాటుకు ఉండే అవకాశాలను సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ, చింత,పూల మొక్కలను నాటి, సంరక్షించాలన్నారు. అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) విద్యాచందన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు చేపట్టిన పాఠశాలల పనుల్లో పురోగతిని వివరించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించడంలో ప్రధానోపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. పాఠశాల నిర్మాణ పనుల్లో సాంకేతిక విషయాలను ఇంజినీరింగ్‌శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా అధికారి ఎం.వెంకటేశ్వరాచారి, సమన్వయకర్తలు నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌కుమార్, అన్నామణి, ఏసీజీఈ ఎస్.మాధవరావు, సమగ్రశిక్ష అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# 8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ఖమ్మం లీగల్,జులై 10, ప్రభాతవార్త:

మూడు క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా చివరి 8వ రోజు న్యాయవాదులు రిలే దీక్షలు బుధవారం సీనియర్ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ దీక్షలో కూర్చున్న న్యాయ వాదులు తన్నీరు పాపయ్య, చెరుకూరి ముక్తాశ్వ ర్రావు, కొత్త రాంబాబు, ప్రభాకర్‌రావు, షేక్ బాను, పిడతల రాంమూర్తి దీక్షలో కూర్చున్నారు. ఈ చటా్టలకు సంఘీబావంగా సిపిఎం పార్టీ నాయకులు ఎం. సుబ్బారావు, పి.శ్రీదేవి, డాక్టర్ గోపినాధ్, బృంద న్యాయవాదులు, కొల్లి సత్యనారాయణ, జక్కంపూడి నాగేశ్వర్‌రావు, బాజీ జాళావతి, ఎల్‌ఐసి నాయకులు కె.వి.లక్ష్మి తిరుమలరావు, శేషగిరిరావు, విప్ల వకుమార్, వై.శ్రీనివాస్‌రావు, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు సంఘీభావం తెలిపారు.

# ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడెం సింగరేణి, జూలై10 - ప్రభాతవార్త:

ఉపాధి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఏజీఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో సంస్థ పరిసర ప్రాంతాల యువతకు అందించే ఉపాధి కోర్సులపై సింగరేణి ప్రధాన కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్స్ అధికారి టీ.శ్రీనివాసరావు, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, కార్యదర్శి మునీల, సమన్వయకర్తలు సుజాత, మీనా కుమారి, పుష్పలత, రమాదేవి, హిమబిందు, అరుణ, స్వర్ణలత, వహీదా, దీప తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్న మేయర్

కార్పొరేషన్, జులై 10, ప్రభాతవార్త:

నగర మేయర్ పునకొల్లు నీరజ బుధవారం కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు. వెంకటేశ్వరస్వామి



సన్నిదిలో కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. నగర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయుర ఆరోగ్యాలతో చల్లాగా దీవించాలని స్వామి వారిని వేడుకున్నారు.

# ఉద్యోగుల బదిలీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి..)

బదిలీలకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, జిల్లా క్యాడర్ పోస్టుల బదిలీ ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటి పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్వర్వులలోని నిబందనల ప్రకారం 4 సంవత్సరాలు ఒకే చోట సర్వీసు పూర్తి చేసిన సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని, అదే సమయంలో 2 సంవత్సరాల సర్వీసుపూర్తి చేసుకున్న ఉద్యోగుల బదిలీకోసం దరఖాస్తు చేసుకోవచ్చని, జులై 9 నుంచి జులై 12వరకు బదిలీల కొరకు దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలో నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి తప్పనిసరిగా బదిలీ కావాల్సిన ఉద్యోగులు, శాఖ పరిధిలోని ఖాళీల తుది జాబితాను రూపొందించి ఉద్యోగస్తులకు అందుబాటులో పెట్టాలని, రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులలోని ప్రాధాన్యత క్రమం వరుసలో బదిలీలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా స్థాయిక్యాడర్ బదిలీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. బదిలీ కోసం వచ్చిన దరఖాస్తు వివరాలను నమోదు చేసి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి నిబంధనల ప్రకారం బదిలీ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని,జిల్లా స్థాయి క్యాడర్‌పోస్టుల బదిలీ దరఖాస్తులను కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటి పరిశీలిస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ ఎదుట బస్ షెల్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. త్రాగునీటికి ఆర్వోప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం నియంత్రించాలని, ప్లాస్టిక్ బాటిళ్లు వాడకూడదని, స్లిల్ వాటర్ బాటిళ్లు వాడాలని ఆయన తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి నెల నెలా వేతనం అందేలా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ కొరకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.శ్రీరామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విటిఎస్ కంపెనీలో 11మంది ఎస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక

ఖమ్మం, విద్యావిభాగం, జులై 10, ప్రభాతవార్త



తమ కళాశాల ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపిక అవ్వడం పట్ల కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎస్‌బిఐటి కళాశాలలో శనివారం నిర్వహించిన విటియస్ ఎంటర్ ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణ నియామకాలలో సియస్‌ఈ, ఈసిఈ విభాగాల విద్యార్థులకు నిర్వహించిన ఎంపికలలో ప్రస్తుత తృతీయ సంవత్సర విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చి జూనియర్ సాఫ్ట్‌వేత్ ఇంజనీర్ ఉద్యోగాలు సాధించారని వారు తెలిపారు. కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం నుంచే నిర్వహించిన శిక్షణ తరగతులు ఇందుకు దోహదం చేశాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రముఖ బహుళజాతి సంస్థ ఐటి సర్వీసెస్, ఐటి ప్రోవైడర్ కంపెనీ అయిన విటియస్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణలో తమ కళాశాలనే ఎన్నుకున్నదని చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ఈ సంస్థలో 11మంది తమ విద్యార్థులు ఎంపిక అవ్వటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెట్ డా.జి.దాత్రి అభినందనలు తెలియజేశారు.ఎంపిక అయిన విద్యార్థులకు వార్షిక ఆదాయగా 8.5లక్షలు అందుతుందని వారు తెలిపారు. సిస్కోపై ఇన్ఫోకాం ఇంటర్న్‌షిప్ ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, టాస్క్ వంటి దిగ్గజ సంస్థల శిక్షణ తరగతులు తమ విద్యార్థులకు నిర్విరామంగా అదించటం వల్లనే ఈ విజయం సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు. 430పైచిలుకు నియామకాలతో జిల్లాలోనే తమ కళాశాల అగ్రగామిగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు.రానున్న రోజుల్లో ద్వితీయ సంవత్సరం నుండే ఇంటర్న్‌షిప్స్, వర్క్‌షాప్స్ నిర్వహించి విద్యార్థులను తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విటిఎస్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ జి.రంజిత్‌కుమార్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ ఆర్.కీర్తన, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు, టిపిఓ యన్.సవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.